


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 66 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 12 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 66 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 12 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## అది భక్తి కాదు... రాజకీయ నటన

### పవన్ కల్యాణ్ పై రోజా ఫైర్

- సనాతన ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు... మండిపడ్డ రోజా
- పవన్ ఆందోళనంతా రాజకీయ నటన అని విమర్శ
- చంద్రబాబును రక్షించడానికే ధర్మంపై మాట్లాడుతున్నారని ఆరోపణ
- పవన్ ప్రసంగాల్లో చిత్తశుద్ధి లోపించిందని వ్యాఖ్య
- తిరుమలకు బోర్డులు కాదు నిజాయతీ అవసరమని స్పష్టం
- ముందు నిలకడగా ఉండటం నేర్చుకోవాలని పవన్‌కు హితవు




పెన్ పవర్ డెస్క్:సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. తాజాగా, ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రోజా కూడా పవన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వివరాలు 2లో..

## కార్యకర్తే అధినేత... అధికారంలో ఉన్నాం అని నిర్లక్ష్యం వద్దు

- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేశ్ కీలక సమావేశం
- ఈ నెలాఖరులోగా పార్టీ, నామినేటెడ్ పదవులన్నీ భర్తీ చేస్తామని ప్రకటన
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు తీర్చాలని స్పష్టీకరణ
- వైసీపీ హయాంలోని అక్రమ కేసులను సమీక్షించి న్యాయం చేస్తామని హామీ
- ఇంఛార్జ్ మంత్రులు, మిత్రపక్షాలతో సమన్వయంగా పనిచేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు ఆయన పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

"టీడీపీ సిద్ధాంతం ప్రకారం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ విధానం పక్కాగా అమలవ్వాలి. ప్రతీ కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యం దక్కేలా చూడాలి. అధికారంలోకి వచ్చామన్న భావనతో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసితో, పట్టుదలతో పనిచేశామో, ఇప్పుడు అంతకుమించిన ఉత్సాహంతో పనిచేసి కార్యకర్తలకు అండగా నిలవాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలకు, కార్యకర్తలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

**నెలాఖరులోగా పదవుల భర్తీ**

ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు తప్పనిసరిగా 'గ్రీవెన్స్' కార్యక్రమాలు నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని తమ స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను ఈ నెలాఖరులోగా భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..



## అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్...

### ఏపీ సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భేటీ
- గంటపాటు కొనసాగిన కీలక సమావేశం
- రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి అంశాలపై చర్చ
- మొంథా తుపాను నష్టాన్ని వివరించిన ముఖ్యమంత్రి
- రైతుల కోసం రూ. 695 కోట్ల అదనపు నిధులు కోరిన సీఎం
- తోతాపూరి రైతులకు రూ. 100 కోట్లు విడుదల చేయాలని వినతి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భేటీ అయ్యారు. చంద్రబాబు ఆహ్వానం మేరకు శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం నాడు అమరావతిలోని సీఎం క్యాంపు

వివరాలు 2లో..

## ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

### భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక

- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు
- భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని
- బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల

వివరాలు 2లో..

## బీహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభంజనం... ముక్తకంఠంతో చెబుతున్న ఎగ్జిట్ పోల్స్!

- బీహారో లో నేడు ముగిసిన రెండో విడత పోలింగ్
- ఎగ్జిట్ పోల్స్ వెల్లడి.. ఎన్డీయేకు భారీ మెజారిటీ అంచనా
- మహాగట్బంధన్‌కు నిరాశ తప్పదంటున్న సర్వేలు
- పనిచేయని ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' ఫ్యాక్టర్
- ఎన్డీయే వైపు భారీగా మొగ్గు చూపిన మహిళా ఓటర్లు
- దాదాపు అన్ని సర్వేల్లోనూ బీజేపీ కూటమికే పట్టం

వివరాలు 2లో..




## జూబ్లీహిల్స్ ఎన్నికపై బెట్టింగ్



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై వందల కోట్ల రూపాయల బెట్టింగ్...!
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హొరాహొరీ
- ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగులు బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా బెట్టింగులు

పెన్ పవర్ డెస్క్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అది ,కారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తుండటం, అత్యధికంగా సెటిలర్ ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావడంతో ఈ ఉప ఎన్నికకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... ఆరుగురు మావోయిస్టుల మృతి



- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఘటన
- భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- మావోయిస్టుల ఉనికి తగ్గిపోయిందన్న బస్తర్ రేంజ్ ఐజీ
- తప్పించుకున్న మావోల కోసం అడవులను జల్లెడ పడుతున్న బలగాలు

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర

వివరాలు 2లో..

## నేను మాటిస్తున్నా.. ఢిల్లీ పేలుళ్లకు కారణమైన ఏ ఒక్కరినీ వదలిపెట్టం



పెన్ పవర్ డెస్క్:: దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ పేలుళ్ల ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పేలుళ్లకు బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నిందితులను చట్టం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నానని అన్నారు.ఢిల్లీ పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దర్యాప్తు సంస్థలు ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నాయని తెలిపారు. విచారణ పూర్తి కాగానే నివేదిక ఆధారంగా

వివరాలు 2లో..

## విజయనగరం ఉగ్ర కుట్ర కేసు... ఇద్దరిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

- ఏపీ, తెలంగాణ టెర్రర్ కుట్ర కేసులో ఇద్దరిపై చార్జిషీట్
- సోషల్ మీడియా ద్వారా యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షిస్తున్నారని ఆరోపణ
- నిందితుల్లో ఒకరు విజయనగరం వాసి, మరొకరు హైదరాబాద్ వాసి
- విశాఖ నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు దోషులకు జైలుశిక్ష
- నిందితులకు 5 ఏళ్ల 10 నెలల సాధారణ జైలుశిక్ష ఖరారు
- యూఏపీఏ, అధికార రహస్యాల చట్టం కింద శిక్ష విధించిన కోర్టు

వివరాలు 2లో..




## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్
- తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, అది ఒక ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి
- సనాతన ఆచారాలను ఎగతాళి చేయడం కోట్ల మంది నమ్మకాన్ని దెబ్బతీయడమేనని వ్యాఖ్యలు
- లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

## ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

### పవన్ కల్యాణ్ పై అంబటి రాంబాబు ఫైర్

- తిరుపతి, సింహాచలంలో భక్తులు చనిపోయినప్పుడు పవన్ ఎక్కడ ఉన్నారన్న అంబటి
- టీడీపీ నేత వద్ద లక్షల కిలోల గోమాంసం దొరికితే ఎందుకు స్పందించలేదని ప్రశ్న
- వైసీపీ ర్యాలీలకు ముందు చంద్రబాబు చెప్పినట్టే పవన్ ట్వీట్లు చేస్తున్నారా? అంటూ ఆగ్రహం
- సనాతన ధర్మ యోధుడినని చెప్పుకోవడం వెనుక ఉన్న నిజ స్వరూపం ఇదేనా? అంటూ ట్వీట్



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఎన్డీయే గెలిచినా నితీష్ కి ఛాన్స్ ఎంతవరకు ?

బీహార్ సీఎం గా గత రెండు దశాబ్దాలుగా నితీష్ కుమార్ పాలిస్తున్నారు. మధ్యలో కొన్ని నెలలు తప్ప 2005 నుంచి ఆయనే బీహార్ సీఎం గా ఉన్నారు. 2020లో ఎన్డీయే కూటమితో జత కట్టి నితీష్ సీఎం అయ్యారు. ఈసారి కూడా ఆయన ఎన్డీయేతో కలిసే ఎన్నికలకు వెళ్ళారు. అయితే ఈసారి ఎన్నికలు మొదలైన దగ్గర నుంచి నితీష్ మళ్ళీ సీఎం కారు అని విపక్షం ప్రచారం చేస్తూ వచ్చింది. అంతే కాదు రాజకీయ విశ్లేషణలు అలాగే వెలువడ్డాయి. ఇక చూస్తే మంగళవారంతో రెండవ విడత పోలింగ్ ముగిసింది. ఈ నెల 14న ఫలితాలు రానున్నాయి.

**వార్ వన్ సైడేనా :**

ఇలా పోలింగ్ ముగిసిందో లేదో ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఒక్కోటిగా బయటకు వచ్చాయి. బీహార్ లో ఎవరు అధికారం చేపడతారు అన్నది చూస్తే కనుక ఎన్డీయేకే అవకాశాలు అన్నీ దాదాపుగా అనేక సర్వే ఏజెన్సీలు గట్టిగానే చెప్పేశాయి. ఒక విధంగా చెప్పాలీ అంటే వార్ వన్ సైడ్ గా సాగింది అని అంటున్నారు. మహా ఘట్ బంధన్ ఈసారి తప్పకుండా పవర్ లోకి వస్తుందని భావించినా ఏ ఒక్క సర్వే కూడా అధికారంలోకి దరిదాపుల్లోకి వస్తుందని తేల్చి చెప్పలేదు. దాంతో ఎన్డీయే గెలుపు ఖాయమని ప్రచారం ఊపందుకుంది.

**కొత్త చర్చ :**

ఇక బీహార్ లో ఎవరు సీఎం అవుతారు అన్నది కొత్త చర్చగా ముందుకు వస్తోంది. ఎన్డీయే గెలిస్తే నితీష్ కుమార్ సీఎం అని అంతా అనుకుంటున్నారు. కానీ బిగ్ ట్విస్ట్ ఏమైనా ఉంటుందా అన్నదే ఇపుడు హాట్ డిబేట్ కి కారణం. బీజేపీ అయితే బీహార్ సీఎం పదవి మీద కన్నేసింది అని చాలా కాలంగా చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి కీలకంగా ఉన్నారు. ఆయన బీహార్ ఎన్డీయేలో అత్యంత ముఖ్య పాత్ర సైతం పోషిస్తున్నారు. పేరు చెప్పకపోయినా ఆయననే బీజేపీ ప్రాజెక్ట్ చేస్తూ వస్తోంది. ఎన్డీయే ఎన్నికల మ్యానిఫెస్టో సైతం నితీష్ కుమార్ తో కలసి ఆయన ఆవిష్కరించారు. దాంతో ఆయనకు అవకాశాలు ఉన్నాయా అన్నదే కొత్త చర్చ.

**జేడీయూ బెటర్ పొజిషన్ :**

అయితే ఎగ్జిట్ పోల్ సర్వేలు చూస్తే కనుక గతం కంటే ఎన్డీయేకు ఎక్కువ సీట్లు వస్తాయని తేల్చాయి. అందులో బీజేపీతో పాటు జేడీయూ సైతం మంచి పర్ఫార్మెన్స్ చేసిందని కనిపిస్తోంది. ఆ విధంగా విశ్లేషణలు కూడా ఉన్నాయి. అయితే ఈ సర్వేలలో పేర్కొన్న మేరకు ఎన్డీయేకు 160 సీట్ల దాకా వస్తే మాత్రం నితీష్ కుమార్ సీఎం కాకపోవచ్చు అని అంటున్నారు. అపుడు బీజేపీకి చెందిన వారే సీఎం గా ఉంటారు అని అంటున్నారు. జేడీయూలో కొంత అసంతృప్తి ఉన్నా దానిని దాటుకుని ముందుకు వెళ్ళే సంఖ్యా బలం ఎన్డీయేకు ఈ లార్జ్ నంబర్ తో ఉంటుందని అంటున్నారు. అలా కాకుండా నంబర్ ఏ 130 దగ్గరలో ఆగిపోతే మాత్రం నితీష్ కుమార్ కి చాన్స్ రావచ్చు అన్నది మరో చర్చ. మొత్తానికి చూడాల్సి ఉంది. ఎన్డీఏ గెలిస్తే కనుక నితీష్ కుమార్ సీఎం అవుతారా లేక కొత్త సీఎం వస్తారా అన్నది.

# అది భక్తి కాదు... రాజకీయ నటన

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ ధర్మం గురించి మాట్లాడటం కేవలం రాజకీయ నటన అని, అందులో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆమె ఆరోపించారు."పవన్ కళ్యాణ్ గారూ, మీరు పవిత్రత, ధర్మం గురించి మాట్లాడిన ప్రతీసారి మీ పక్షపాత వైఖరి స్పష్టంగా బయటపడుతుంది. మీ ఆందోళన కేవలం ఎంపిక చేసుకున్న అంశాలకే పరిమితమని తెలిసిపోతుంది. తిరుమలలో భక్తులు చనిపోయినప్పుడు గానీ, వ్యవస్థలో తీవ్రమైన లోపాలు బయటపడినప్పుడు గానీ మీ నోరు పెగలలేదు. కానీ, ఎప్పుడైతే చంద్రబాబుకు ఒక రక్షణ కవచం అవసరమవుతుందో, అప్పుడు హఠాత్తుగా మీరు ధర్మం గురించి ప్రవచనాలు మొదలుపెడతారు.దీన్ని భక్తి అనరు, స్వచ్ఛమైన రాజకీయ నటన అంటారు. మీరు నిజాయతీ గురించి మాట్లాడతారు, కానీ నిజాయతీ అంటే మనకు అసౌకర్యంగా ఉన్నప్పుడు కూడా నిజాన్ని నిర్భయంగా చెప్పగలగడం. మీరు ఆ పని ఎప్పుడూ చేయలేదు. మీ సొంత మిత్రపక్షాల నుంచి జవాబుదారీతనం రాబట్టాల్సిన సమయం వచ్చినప్పుడు మౌనంగా ఉంటూ, సులభమైన లక్ష్యాలను ఎంచుకుని విమర్శలు చేస్తారు. అందుకే మీ ధర్మోపన్యాసాలు డొల్లగా వినిపిస్తున్నాయి.ధర్మం గురించి గొప్ప ప్రసంగాలు ఎవరైనా ఇవ్వగలరు. కానీ అసలైన అవసరం వచ్చినప్పుడు దాని కోసం నిలబడే ధైర్యం ఎవరికి ఉంది అన్నదే అసలైన ప్రశ్న. ఆ పరీక్షలో మీరు ప్రతీసారీ విఫలమయ్యారు. తిరుమల సమస్యలను ఏదో ఒక బోర్డు లేదా కమిటీ పరిష్కరించదు. చిత్తశుద్ధి, నిజాయతీ మాత్రమే పరిష్కరించగలవు. కానీ ఆ రెండూ మీ రాజకీయాల్లో కొరవడ్డాయి.ఇతరులకు నీతులు చెప్పే ముందు, ముందు మీరు నిలకడగా ఉండటం నేర్చుకోండి. తిరుమలకు కావాల్సింది చిత్తశుద్ధి... మీలాంటి వారి స్క్రిప్టెడ్ ఆక్రోశాలు కాదు" రోజా హితవు పలికారు.

# విజయనగరం ఉగ్ర కుట్ర కేసు... ఇద్దరిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన విజయనగరం టెర్రర్ కుట్ర కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక ముందడుగు వేసింది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులపై విశాఖపట్నంలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో మంగళవారం చార్జిషీట్ దాఖలు చేసింది. నిందితుల్లో ఒకరు విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్ ఉర్ రహ్మాన్ కాగా, మరొకరు తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్.

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు ప్రాంతాల్లో దాడులకు కుట్ర పన్నారనేది వీరిపై ప్రధాన ఆరోపణ. ఈ మేరకు వారిపై భారతీయ న్యాయ సంహిత , పేలుడు పదార్థాల చట్టం, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ) కింద అభియోగాలు నమోదు చేశారు.

గత మే 16, 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు సిరాజ్, సమీర్‌లను అరెస్ట్ చేశారు. అనంతరం కేసు తీవ్రత దృష్ట్యా ఎన్ఐఏ దర్యాప్తును చేపట్టింది. నిందితులు ఐసిస్ భావజాలంతో ప్రభావితమై, ఇన్‌స్టాగ్రామ్, సిగ్నల్ వంటి యాప్‌లలో పలు గ్రూపులు క్రియేట్ చేసి వందలాది మంది యువతను లక్ష్యంగా చేసుకుని విద్వేష ప్రచారానికి పాల్పడినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. దేశ సమగ్రత, భద్రత, మత సామరస్యానికి భంగం కలిగించేలా వీరి కార్యకలాపాలు సాగాయని అధికారులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది.

**నేవీ గూఢచర్యం కేసులో ఇద్దరికి జైలుశిక్ష**

ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌తో సంబంధాలున్న విశాఖపట్నం నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు శిక్ష ఖరారు చేసింది. విశాఖపట్నం జిల్లాకు చెందిన కలవలపల్లి కొండబాబు,

హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాకు చెందిన అవినాశ్ సోమల్‌కు 5 సంవత్సరాల 10 నెలల సాధారణ జైలు శిక్ష విధించింది.యూఏపీఏ సెక్షన్ 18, అధికార రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 కింద కోర్టు వీరిని దోషులుగా తేల్చింది. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ. 5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఏడాది జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది.

# కార్యకర్తే అధినేత... అధికారంలో ఉన్నాం అని నిర్లక్ష్యం వద్దు

- మొదటి పేజి తరువాయి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులన్నింటినీ సమీక్షించి, వారికి చట్టపరంగా న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

**సమన్వయంతో ముందుకు సాగాలి**

రాష్ట్రంలోని అన్ని జోన్ల కోఆర్డినేటర్లు తమ పరిధిలోని ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని లోకేశ్ సూచించారు. ముఖ్యంగా జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్‌లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జోనల్ కోఆర్డినేటర్లు ప్రతి నియోజకవర్గంలో పర్యటించి, పార్టీ వ్యవహారాలపై సమీక్షలు జరపాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు పెంచే బాధ్యత కోఆర్డినేటర్లదేనని స్పష్టం చేశారు. క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి కార్యకర్తలు, కుటుంబ సాధికార సారథులతో సమావేశాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు.

ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పింఛన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమాలపై వారు సమర్పించే నివేదికలను పార్టీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు. పార్టీ ప్రమాద బీమాకు సంబంధించిన చెక్కులను కూడా సకాలంలో బాధిత కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు. ప్రతీ నాయకుడు పార్టీ నిర్దేశించిన మార్గంలోనే నడవాలని, సమష్టి కృషితో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై బెట్టింగ్

- మొదటి పేజి తరువాయి

పార్టీల మధ్య హోరాహోరీ పోరు కనిపించింది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగ్‌లు జరిగినట్లు సమాచారం. దాదాపు 500 కోట్ల రూపాయల వరకు బెట్టింగ్‌లు జరిగాయని తెలుస్తోంది. గెలుపుతో పాటు మెజార్టీపై కూడా బెట్టింగ్‌లు వేసినట్లు చెబుతున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా పెద్ద ఎత్తున బెట్టింగ్ కాశారని సమాచారం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్మాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఆయా పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే అవకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలుపుతున్నాయి.

# నేను మాటిస్తున్నా.. ఢిల్లీ పేలుళ్లకు కారణమైన ఏ ఒక్కరినీ వదలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

ఈ విషాదానికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు.ఢిల్లీ పేలుడు బాధితులకు సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కూడా నివాళులర్పించింది. సుప్రీంకోర్టు చట్ట నియమాలను కాపాడటానికి కట్టుబడి ఉందని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో సుప్రీంకోర్టు దేశ పౌరులకు అండగా నిలుస్తుందని అన్నారు.

# బీహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభంజనం... ముక్తకంఠంతో చెబుతున్న ఎగ్జిట్ పోల్స్!

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే మరోసారి ఘన విజయం సాధించబోతోందని ఎగ్జిట్ పోల్స్ ముక్తకంఠంతో చెబుతున్నాయి. మంగళవారం రెండో విడత పోలింగ్ ముగిసిన వెంటనే వెలువడిన దాదాపు అన్ని సర్వేలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకే అధికారాన్ని కట్టబెట్టాయి. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి అయిన మహాగట్బంధన్ కూటమికి తీవ్ర నిరాశ తప్పదని అంచనా వేశాయి.వివిధ జాతీయ సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, ఎన్డీయేకు 130 నుంచి 167 సీట్ల వరకు దక్కే అవకాశం ఉంది. మరోవైపు, మహాగట్బంధన్ కూటమి 70 నుంచి 108 స్థానాల మధ్య పరిమితం కావొచ్చని తెలుస్తోంది. బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 122 సీట్ల మేజిక్ ఫిగర్ అవసరం కాగా, ఎన్డీయే సునాయాసంగా ఆ మార్కును దాటుతుందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.ఈ ఎన్నికల్లో ప్రభావం చూపుతారని భావించిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ ఏమాత్రం సత్తా చాటలేకపోయిందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చాలా సర్వేలు ఆయన పార్టీకి 0 నుంచి 5 సీట్ల లోపే వస్తాయని పేర్కొన్నాయి. దీంతో, బీహార్ రాజకీయాలపై 'పీకే ఫ్యాక్టర్' పనిచేయలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

మ్యాట్రిజ్ ఎగ్జిట్ పోల్ ప్రకారం, మిథిలాంచల్, భాగల్‌పూర్ వంటి ప్రాంతాల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, 65 శాతం మంది మహిళా ఓటర్లు ఎన్డీయేకు మద్దతుగా నిలిచినట్లు ఈ సర్వే వెల్లడించింది. అలాగే, 51 శాతం ఓబీసీలు, 49 శాతం ఎస్సీ ఓటర్లు కూడా ఎన్డీయే వైపే మొగ్గు చూపినట్లు పేర్కొంది.మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఈ విధంగా ఉన్నప్పటికీ, పూర్తి ఫలితాలు తెలియాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

బీహార్ లో మొత్తం 243 స్థానాలకు గాను... నవంబరు 6న జరిగిన తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది. నేడు (నవంబరు 11) రెండో విడతలో మిగిలిన 122 స్థానాలకు పోలింగ్ చేపట్టారు. పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియగానే, ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. రెండు విడతల పోలింగ్ పూర్తయ్యాక ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉందో చూస్తో...

# అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్... ఏపీ సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ సమస్యలు, రైతుల సంక్షేమానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ సహకారంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'మొంథా' తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తుపాను కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్రం నుంచి ప్రత్యేక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రి ముందుంచారు. పీఎం-ఆర్కేవీవై-పీడీఎంసీ (ప్రధానమంత్రి కృషి వికాస్ యోజన - పర్ డ్రాప్ మోర్ క్రాప్) పథకం కింద రాష్ట్రానికి అదనపు నిధులు కేటాయించాలని కోరారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ. 695 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.అదేవిధంగా, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి మామిడి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను చంద్రబాబు వివరించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా రూ. 100 కోట్లను వెంటనే విడుదల చేయాలని శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. రాష్ట్ర రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ఈ సమావేశంలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

# ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, ఆయన పూర్తిగా చంద్రబాబు చేతిలో రాజకీయ కీలుబొమ్మగా మారారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేవలం చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరిస్తూ, ఆయన రాజకీయ ప్రయోజనాల కోసమే పవన్ పనిచేస్తున్నారని అంబటి ధ్వజమెత్తారు."ఓ మై గాడ్... నిజంగా నాకు ఆశ్చర్యం వేస్తోంది. సనాతన ధర్మ యోధుడినని చెప్పుకునే పవన్ కల్యాణ్ గారు ఎట్టకేలకు తన సుదీర్ఘ నిద్ర నుంచి బయటకు వచ్చారు. కానీ ఆయన వచ్చింది న్యాయం కోసమో, ధర్మం కోసమో కాదు. కేవలం చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం వాయించే ప్రచార డప్పుకు అనుగుణంగా డ్యాన్స్ చేయడానికి మాత్రమే! ఇది చూస్తుంటే నాకు నవ్వొస్తోంది. నేను సూటిగా అడుగుతున్నాను. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయినప్పుడు ఈ ధర్మ పరిరక్షకుడు ఎక్కడికి వెళ్లారు? సింహాచలంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈయన దైవాగ్రహం ఏమైంది? కాశీబుగ్గలో తొమ్మిది మంది అమాయకులు మరణించినప్పుడు ఈ మహాయోధుడు ఎందుకు కనిపించలేదు? ఒక్కటంటే ఒక్క సంఘటన జరిగిన చోటుకు ఆయన వెళ్లలేదు. ఒక్క మాట మాట్లాడలేదు. కనీసం ప్రగాఢ సానుభూతి కూడా ప్రకటించలేదు. ఒక ప్రజా నాయకుడి నుంచి కనీసం ఆశించే మానవత్వం కూడా చూపించకుండా, బాధిత కుటుంబాలను కలవకుండా ఏం సాధించారు?ఇక అసలు విషయానికి వద్దాం. విశాఖపట్నంలో టీడీపీ నేత సుబ్రహ్మణ్య గుప్తాకు చెందిన కోల్డ్ స్టోరేజ్‌లో 1,89,000 కిలోల గోమాంసం పట్టుబడినప్పుడు, సనాతన ధర్మాన్ని కాపాడతానని చెప్పే పవన్ కల్యాణ్ గారు మళ్ళీ మాయమైపోయారు. ఆ ఘటనపై ఆయనలో ఎలాంటి ఆగ్రహం లేదు, కనీసం

ఖండన లేదు. కేవలం నిశ్శబ్దం, కపటత్వం మాత్రమే కనిపించాయి.కానీ ఈ రోజు, సరిగ్గా నవంబర్ 12న వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ తలపెట్టిన ర్యాలీలకు ముందు, పవన్ గారు అకస్మాత్తుగా మేల్కొన్నారు. వెంటనే 'ఎక్స్' లోకి వచ్చి చంద్రబాబు అందించిన పాత చింతకాయ పచ్చడి లాంటి స్క్రిప్ట్‌ను వల్లించడం మొదలుపెట్టారు. పవన్ గారూ, దీన్ని ధర్మం అనరు. ఇది నిస్సిగ్గుగా చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా మారి చేస్తున్న రాజకీయ నాటకం. ఇది మీ నిబద్ధతను, మీ సిద్ధాంతాలను మీరే అపహాస్యం చేసుకోవడం కాదా? జనం అన్నీ గమనిస్తున్నారన్న విషయం మీకు గుర్తుందా?" అంటూ అంబటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ... థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు.ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... ఆరుగురు మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి

ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు.పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి.ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు.ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు. "ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మఢ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

# తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు."సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు.అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

## అల్లినగరం గ్రామ సచివాలయ సిబ్బందిపై కొమరోలు

# ఎంపీడీవో సత్యం ఆగ్రహం

*ప్రభుత్వ సర్వేల నిర్వహణ పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్న గ్రామ సచివాలయ సిబ్బంది.*

*సిబ్బంది జీతాలు నిలిపివేయాలంటూ కార్యదర్శికి ఆదేశాలు.*







**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామ సచివాలయాల సిబ్బంది పని తీరుపై కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాల తనిఖీలలో భాగంగా సోమవారం ఎంపీడీవో సానికొమ్ము సత్యం కొమరోలు మండలంలోని తాటిచెర్ల, బ్రాహ్మణపల్లి ,అల్లినగరం గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు .ఆ సందర్భంగా అల్లినగరం గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరు పట్ల ,సర్వేల నిర్వహణ పట్ల ఎంపీడీవో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బలహీన వర్గాల కోసం నిర్వహిస్తున్న కౌశలం, సిటిజన్, ఈకేవైసీ, తల్లికి వందనం, చిన్నారుల బయోమెట్రిక్ ,వాహన మిత్ర ,ఆధార్ సీడింగ్ ,తదితర ప్రభుత్వ సర్వేలను త్వరగా గతిన పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, అయితే అల్లినగరం గ్రామ సచివాలయ సిబ్బంది వద్ద సర్వేలకు సంబంధించిన వివరాలు లేకపోవటమే కాకుండా సర్వేలపై వారికి అవగాహన కూడా లేకపోవడం విచారకరమని ఆయన తెలిపారు. గతంలో అనేక పర్యాయాలు తాము హెచ్చరించామని ,అయినప్పటికీ అల్లినగరం గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరులో ఎలాంటి మార్పులు కనిపించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధులను సక్రమంగా, అంకితభావంతో ,సమర్థవంతంగా నిర్వహించవలసిన సిబ్బంది అందుకు తిలోదకాలు ఇచ్చి ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, వారి ఉద్యోగ బాధ్యత వారికే తెలియని పరిస్థితి ఏర్పడిందని ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 20 తేదీలోగా ప్రభుత్వ నిర్ణయించిన సర్వేలన్నీ పూర్తి చేయని యెడల సిబ్బందికి జీతాలు నిలుపుదల చేయాలని గ్రామ సచివాలయ కార్యదర్శి దస్తగిరిని ఆదేశించారు. సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకొని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులను సక్రమంగా నిర్వహించని యెడల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇక బ్రాహ్మణ పల్లె ,తాటిచెర్ల గ్రామ సచివాలయాలలో సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉన్నదని, ప్రభుత్వ సర్వేలన్నింటినీ వారు సక్రమంగా నిర్వహిస్తున్నారని ,సర్వే పనుల్లో పురోగతి కనిపిస్తున్నదని ఎంపీడీవో సత్యం వివరించారు.

పెన్ పవర్ ప్రకాశం

# రేషన్‌కి బదులు వాటర్..!

*శతకోడు రేషన్ షాపులో వాటర్ క్యాన్ తూకం*

*బియ్యం బదులు నగదు చెల్లింపు! - అధికారులు ఎక్కడున్నారు?*



**పుల్లల చెరువు పెన్ పవర్, నవంబర్ 11**

పుల్లలచెరువు మండలంలోని శతకోడు గ్రామంలో రేషన్ షాపు డీలర్లు పేదల రేషన్‌పై మోసం చేస్తున్న దారుణం వెలుగుచూసింది. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమ లాభాల సాధనంగా మార్చేసి, కార్డుదారులను మోసం చేస్తున్న తీరు స్థానికులను షాక్‌కు గురి చేస్తోంది.గ్రామస్తుల సమాచారం మేరకు, శతకోడు గ్రామంలోని రేషన్ దుకాణంలో బియ్యం తూకం వేయాల్సిన స్థలంలో డీలర్ వాటర్ క్యాన్లను ఉంచి తూకం చూపిస్తున్నాడు.లబ్ధిదారులకు తగినంత బియ్యం అందడం లేదు. అంతేకాదు, కొంతమంది కార్డుదారుల వేలిముద్రలు తీసుకుని బియ్యం ఇవ్వకుండా వారికి నగదు బదిలీ చేస్తూ డీలర్ సొమ్ము చేసుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే బియ్యం తూకానికి బదులుగా కాటా మీద వాటర్ బాబుల్ పెట్టి బరువు చూపించి, బియ్యం ఇవ్వకుండా లబ్ధిదారులను మోసం చేస్తున్నాడట. ఈ వ్యవహారంపై గ్రామస్థులలో ఆగ్రహం నెలకొంది. వేలిముద్రలు వేసిన తర్వాత కూడా బియ్యం అందకపోవడం, బదులుగా కిలోకు 15రూపాయలు చొప్పున నగదు ఇవ్వడం వంటి అవకతవకలు బహిర్గతమయ్యాయి.పేదలకు అందాల్సిన బియ్యాన్ని రేషన్ గూడెంలోనే డీలర్లు అమ్ముకొనే వస్తున్నారని బహిరంగంగానే వినిపిస్తున్నా, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం ఆశ్చర్యం వేస్తుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒకే షాపులో జరిగే మోసం కాదని, మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని సమాచారం. కొందరు కూటమి నాయకుల ఆశీస్సులతో ఈ రేషన్ దందా మరింత విస్తరిస్తోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం, ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వలన డీలర్లు మరింత మోసానికి పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.పేదల బతుకుదెరువు అయిన రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ఇలా దోచుకోవడం ప్రజల్లో తీవ్ర అసహనాన్ని కలిగిస్తోంది. మేము వేలిముద్ర వేస్తే బియ్యం ఇవ్వడం లేదు. డబ్బులు ఇస్తున్నారు. మాకు డబ్బులు కాదు, బియ్యం కావాలి అని గ్రామంలోని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇక ఈ ఘటన వెలుగులోకి రావడంతో జిల్లా సివిల్ సప్లై అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు వెంటనే స్పందించి సదరు డీలర్‌పై విచారణ జరపాలని, కఠిన చర్యలు తీసుకోవాలని కార్డుదారులు డిమాండ్ చేస్తున్నారు.ఇలా అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే పేదలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ బియ్యం గల్లంతవుతుంది అని గ్రామస్తులు హెచ్చరించారు.రేషన్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా, పేదల హక్కులు కాపాడేలా అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆలోచనతో రండి.. అవకాశాలు అందుకోండి

- పెట్టుబడులకు అనువుగా 175 నియోజక వర్గాల్లో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు
- కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే
- 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కుల ప్రారంభించిన సీఎం










**కనిగిరి/ పిసిపల్లి పెన్ పవర్, నవంబర్ 11**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. యువత ఆలోచనలతో ముందుకు వస్తే పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ప్లగ్ అండ్ ప్లే విధానంలో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యుత్తు, నీటి సరఫరా, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తూ పెట్టుబడులకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీంతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1597 ఎంఎస్ఎంఈ సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సీఎం చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామిక వేత్తలతోనూ సీఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు

పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం తగిన చేయూత అందిస్తుందని సీఎం అన్నారు. ఈ అంశంపై మాట్లాడుతూ “నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి 2 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం.175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తను తయారుచేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటం కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభం అవుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లను మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ బయో ఫ్యూయెల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసేలా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్నాం. డ్రోన్ సిటీని ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నాం. సివిలియన్, డిఫెన్స్ అప్లికేషన్ల కోసం డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమ కూడా త్వరలోనే ఏర్పాటు అవుతోంది. 14,15వ తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా 8 లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి

గత పాలనలో పరిశ్రమలు మూతపడ్డాయని .. పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ”చెత్త నుంచి సంపద సృష్టించడమే ఇప్పుడు కొత్త విధానం. కొత్తగా ఏర్పాటు అవుతున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు దీనిని అందిపుచ్చుకోవటం సంతోషదాయకం. దీనిద్వారా రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పారిశ్రామిక పార్కుల్లో విద్యుత్, నీళ్లు, రహదారులు వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉద్యోగాలు ఇవ్వటం కాదు... పారిశ్రామికవేత్తగా చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని నిరూపిస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రంలో 17 నెలల క్రితం పాలనా పగ్గాలు చేపట్టాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం’ అని సీఎం వివరించారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేశారు. కరెంటు వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం చెల్లించారు. ఆ నిధులు వృధా కాకుండా ఉండి ఉంటే రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు కట్టుకునే వాళ్లం. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో ఛలోఛలో అని పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే... ఇప్పుడు భలేభలే అంటూ రాష్ట్రానికి వస్తున్నారు. విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోంది. ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసం. కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఏపీనే. ప్రధాని మోదీ ఏది మొదలు పెట్టినా ఏపీలో తక్షణం అమలు చేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇస్తున్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా మంత్రి లోకేష్ పనిచేస్తూ సాధించి తీసుకువస్తున్నారు. అని సీఎం స్పష్టం చేశారు.

సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆలోచనలే ఇప్పుడు ఆస్తి, రైతులు ఎఫ్‌పీఓలు పెట్టుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా కల్చర్, సేవల రంగంతో పాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లాలి. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకునేలా అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలు తిరుపతి సహా మరికొన్ని ప్రాంతాలతో మరో రీజియన్‌గా అభివృద్ధి చేస్తాం. పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్ గా తయారు చేస్తాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో సగటు తలసరి ఆదాయం గణనీయంగా పెంచేలా పనిచేస్తున్నాం. రామాయపట్నం పోర్టుకు దగ్గరే బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో సంపద సృష్టింస్తాం.. అందులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తాం’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

వచ్చే ఏడాది వెలుగొండ ద్వారా నీళ్లు

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టా. ఈ ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు తీసుకొస్తాం. అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు విస్తరించాల్సి ఉంది. 2026లో వెలిగొండ పూర్తి చేసి నీళ్లిస్తాం. కనిగిరి ఇక కనకపట్నం అవుతుంది. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల్లో కరవు అధికంగా ఉంటుంది. ఈ నియోజకవర్గాలకు నీళ్లిస్తామని హామీ ఇచ్చాం.. దాన్ని త్వరలోనే నెరవేరుస్తాం. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయింది. శ్రీశైలం నుంచే కాదు గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తాం. వైకుంఠపాళి వల్లే ప్రజల కష్టాలు తీరకుండా అలాగే ఉండిపోయాయి. భవిష్యత్తులో ఇది జరక్కూడదు’ అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం - డిఆర్ఓ చిన ఓబులేసు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 11**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జీవితం ఆదర్శనీయం.. అనుసరణీయం అని ప్రకాశం జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి బి. చిన్న ఓబులేసు అన్నారు. మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ వద్ద గల ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ చినబాబు లేసు మాట్లాడుతూ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించిన అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్ అని తెలిపారు. అతి చిన్న వయసులోనే భారత కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులుగా ఆయన పనిచేశారని తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యాశాఖలో సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అని కీర్తించారు. అబుల్ కలాం అనేది ఆయన బిరుదు అని ఆజాద్ ఆయన కలం పేరు అని తెలిపారు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా విద్యాశాఖ మంత్రిగా





ఆయన సేవలు అందించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలు జీవితం గడిపిన అబుల్ కలామ్ ఆజా సేవలు మరువలేనివని డిఆర్ఓ తెలిపారు. 1912లో అల్ హిలాల్ అనే ఉర్దూ పత్రికను స్థాపించి ప్రజలలో స్వాతంత్ర్య విప్లవాత్మక భావాలు పెంచడానికి దోహదపడ్డారన్నారు. భారత దేశంలో విద్యా రంగానికి ఆయన చేసిన కృషి సాటి లేనిదని అందుకే ఆయన జన్మదినం నవంబర్ 11 మైనారిటీ సంక్షేమ దినోత్సవం.. జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్ కఫీల్ భాష, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అజీమున్నీసా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, ముస్లిం ప్రజా సంఘాల నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, సయ్యద్ ఇస్మాయిల్, షేక్ అబ్దుల్ రవూఫ్, తెలుగుదేశం నాయకులు షేక్ సిలార్, షేక్ కాలేషా బాబు, షేక్ అన్వర్, షేక్ మోమిన్, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా కార్యక్రమం



**పొన్నలూరు పెన్ పవర్, నవంబర్ 11**

మండలంలోని చెరుకూరు గ్రామంలో ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కళాజాతర కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు పి డి సి సి బ్యాంకు చైర్మన్ కే సీతారామయ్య ,సీఈవో డి వి శర్మ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు నా బోర్డ్ ఆర్థిక సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత పై కళాజాతర నిర్వహిస్తున్నట్లు తారక రామ కళాజాతర బృందం తెలిపారు పి డి సి సి బ్యాంక్ ప్రజలకు అందిస్తున్న సేవలు సేవింగ్స్ అకౌంట్స్ ,బంగారం, వ్యవసాయ రుణాలు, లాకర్ సదుపాయాలు వంటి సేవలను ప్రజలకు వివరిస్తూ చెరుకూరు గ్రామంలో కళాకారులు గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్పర్సన్ వడ్డే మాల్యాద్రి, నాయకులు దాసరి తిరపతయ్య , నల్లమోతు వెంకటేశ్వర్లు సీఈవో జే రాజేశ్వర్ రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

ప్రకాశం జిల్లా పర్యటనలో పీసీపల్లి మండలం, గుంటూరు లింగన్నపాలెంలో ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గిద్దలూరు శశాంసభసభ్యులు ముత్తుముల అశోకరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## గిద్దలూరులో పోలీసులు ముమ్మర తనిఖీలు!



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్11**

ఢిల్లీ ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద బాంబు పేలుళ్ల దృష్ట్యా గిద్దలూరు పట్టణంలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు గిద్దలూరు రైల్వే స్టేషన్ లలో రద్దీగా ఉన్న ప్రదేశాలలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన ఎడల, ఎక్కడైనా అనుమానస్పద వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు తెలియపరచాలని పిఎస్ఐ వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇమ్మానియేల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొట్టిపల్లి, కంకరవానిపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**



కొమరోలు మండలం లోని తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్స్టేషన్ పరిధి లోని పొట్టి పల్లి, కంకర వానిపల్లి గ్రామాలకు ఈ నెల 12వ తేదీ బుధ వారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటులో భాగంగా ఈ నెల 12వ తేదీన పొట్టి పల్లి, కంకరవానిపల్లి గ్రామాలలో కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు . దీనితో ఆ రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నామని ,కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శ్రీనివాసులు కోరారు.

## సి ఎస్ పురం ఎస్టి పాఠశాలకు దాతలు సౌండ్ సిస్టమ్స్ అందజేత

### విద్యాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం ఎంఈఓ రాజాల కొండారెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 11**

విద్యారంగం అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎస్టి పాఠశాలకు దాతలు మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన పులి రామచంద్ర రెడ్డి మరియు సి ఎస్ పురం పట్టణానికి చెందిన మారెళ్ళ రవికుమార్ సంయుక్తంగా రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టమ్స్ ను పాఠశాలకు అందజేశారు. సౌండ్ సిస్టమ్స్ మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిపోగు అంతోని, సి ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఇఓ రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉంటేనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, దాతల సహకారంతో పాఠశాలలు మరింత మెరుగైన విద్య సాధ్యమవుతుందని, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచడానికి, పాఠశాలలు ఆధునిక సదుపాయాలతో ముందుకు సాగడానికి దాతల సహకారం కీలకమని అన్నారు ఇలాంటి కార్యక్రమాలకు మరింతమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాలలకు సహకారం అందించాలని కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కీ పోగు ఆంటోనీ మాట్లాడుతూ దాతల సహకారం పాఠశాలకు ఎంతో కీలకమని, పాఠశాల మౌలిక సదుపాయాలు, విద్య బలోపేతానికి దోహద పడుతుందని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పలువురు దాతలను అభినందించి సన్మానించారు ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఎంఈఓ డి రామిరెడ్డి, స్థానిక నాయకులు భువనేశ్వరం, సురేష్, రాజా, బలభద్ర ప్రసాద్, మస్తాన్, పాఠశాల ఉపాధ్యాయులు తోట శ్రీనివాసులు, పున్నమ్మ, సిఆర్పి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శనగపంట వేసే రైతులు

### విత్తనశుద్ధి చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

గిద్దలూరు మండలంలో కొత్తకోట , కొమ్ము్నూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ శనగ పంట వేసే రైతులు తప్పనిసరిగా 3-5 గ్రాములు ట్రైకోడెర్మా విరిడి లేదా 2-3 గ్రాములు థైరామ్ లేదా క్యాప్టన్ ఒక కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని దీనిద్వారా విత్తనం నుండి , భూమి నుండి వచ్చే తెగుళ్లను 30 రోజుల వరకు కాపాడుకోవచ్చని తెలిపారు. తెల్ల బర్లి పొగాకు వేసే రైతులందరూ తప్పనిసరిగా మీరు నారు లేదా విత్తనం తీసుకున్న కంపెనీల నుండి తప్పనిసరిగా అగ్రిమెంట్లు తీసుకోవాలన్నారు. కంపెనీ ప్రతినిధులకు కూడా ఈ విషయం సంయుక్త కలెక్టర్ ఆదేశించి ఉన్నారని,కంపెనీ వారు కూడా అగ్రిమెంట్లు ఇవ్వడానికి అంగీకరించారని తప్పకుండా అగ్రిమెంట్ తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం రబీ సీజన్లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న (విత్తనోత్పత్తి) వేయడానికి సిద్ధంగా ఉన్నారని , రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకోవాలన్నారు. అగ్రిమెంట్ ఉన్నప్పుడు మాత్రమే తర్వాత ఏదైనా కారణాల వలన దిగుబడి తగ్గినా, క్రాసింగ్ సరిగా జరగకపోయినా, తెగుళ్లు ఎక్కువగా వచ్చిన, ధరలు సరిగా ఇవ్వకపోయినా వారిమీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామ సభ అనంతరం కంది పంట క్షేత్ర పరిశీలన చేసి ప్రస్తుతం పంట కళ్ళే దశలో



ఉన్నదని మారుకా మచ్చల పురుగు గుడ్లు ఉండే అవకాశం ఉందిని వాటి నివారణకు వేపనూనె ఎకరాకు 500 మిల్లి మరియు క్లోర్ పైరిఫోస్ 50 ఈసీ 250 మిల్లి ఎకరాకు పిచికారీ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్, గోవింద్ భాష మరియు రైతులు పాల్గొన్నారు.

## గృహాల హక్కుల పై అవగాహన




**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 11**

పుల్లల చెరువు మండలం మానేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం సమిత్వ గ్రామ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామ సభలో పంచాయతీ సిబ్బంది సమిత్వ ఇంటి హక్కుల యాజమాన్య పత్రాలను గృహ యజమానుల పరిశీలన నిమిత్తం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా యజమానులకు 9(2) నోటీసులు అందజేయడం జరిగింది. వీటిలో వారి ఇంటి మరియు స్థల వివరాలను పరిశీలించి తప్పులు ఉన్న పక్షంలో తెలియజేయాలని సూచించారు. తప్పులు గుర్తించిన సందర్భంలో 10(2) నోటీసు ద్వారా సవరణలు చేయించుకోవాలని యజమానులకు సూచించారు.గ్రామంలోని అన్ని గృహాల హక్కుల వివరాలు సభలో ఉంచి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పత్రాలను సక్రమంగా సిద్ధం చేసి గృహ యజమానులకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా వేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్11**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు మంగళవారం ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి అన్నారు. అలాగే దేశ తొలి విద్యా శాఖ మంత్రి గా విద్యా రంగంలో అనేక సంస్కరణలు చేపట్టిన గొప్ప విద్యా వేత్త అని ఆయన సేవలను కొనియాడారు. ఆ మహనీయుని ఆదర్శాల కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి చైర్మన్ అలిభేగ్ మరియు కళాశాల డైరెక్టర్ మీర్జా మహమ్మద్ మసూద్ అలీబెగ్,ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి. ఈడి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కె మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి

### బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్11**

బిజెపి , నాయకులపై, ఎన్డీయే నాయకులపై చేస్తున్న అసత్య ఆరోపణలు,దుష్ప్రచారాలు మానుకోవాలని బిజెపి నాయకులు హితవుపలికారు. లేదా చేసిన ఆరోపణలు నిరూపించాలని, కోరారు. భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో లో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జరిగిన సమావేశం లో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాచర్ల కు చెందిన పల్లె బోయిన వినోద్ కుమార్ అనే ఆర్మీ ఉద్యోగం చేసే వ్యక్తి ఎన్డీయే నాయకులపై, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారని అంతే కాకుండా రాచర్ల మండల జనసేన అధ్యక్షులు శంకర్, రాచర్ల మండల టీ డి పి అధ్యక్షులు యోగానంద్ ,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మీద అసత్య ఆరోపణలు,వ్యక్తిగత ఆరోపణలు మాను కోవాలని హితవుపలుకుతూ,చేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా పోలీస్ డిపార్ట్మెంట్ ఇటువంటి సోషల్ మీడియాలో వేదికగా అసత్య ప్రచారాలు చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు . ఈ సమావేశం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,మాజీ జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య , ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.



## పొద్దున్నే ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార దిశలో పయనిస్తూ తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న

# మున్సిపల్ కమిషనర్ రమణ బాబు

### శాసన సభ్యుని సహకారం తో గిద్దలూరు మున్సిపాలిటీ ని సుందరంగా తీర్చిదిద్దుతాం -డ్రైనేజి లు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత






**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

పొద్దు పొద్దున్నే పట్టణం లో ని ప్రజలు నిద్ర లేవక ముందే మున్సిపాలిటీ లో వాడ వాడ ల కలియ తిరుగుతూ ప్రజల తో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార మార్గాలు అన్వేషిస్తూ గిద్దలూరు మున్సిపాలిటీ ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. గిద్దలూరు కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన నాటి నుండి ఈ వి రమణ బాబు మున్సిపాలిటీ లో ఓ కొత్త ఒరవడి కి శ్రీకారం చుట్టారు. తెల్ల వారకముందే పట్టణంలో కలియ తిరుగుతూ ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ మరో పక్క పారిశుధ్య పనుల పర్యవేక్షణ చేస్తూ మరో పక్క మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలిస్తూ ప్రజల కు మెరుగైన సేవల ను అందిస్తూ గిద్దలూరు మున్సిపాలిటీ ప్రజల్లో తన కంటూ ఓ ప్రేత్యేకమైన ముద్ర వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అధికారి ఐనా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయని ఆ సమస్య ల పరిష్కారానికి అన్వేషించవచని ఆయన పేర్కొన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ లో ఇటీవల అనేక అభివృద్ధి కార్యక్రమాల ను చేపట్టామని ఇందులో ప్రధానం గా సి సి రోడ్లు డ్రైనేజి ల కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పట్టణంలో శ్రీరామ్ నగర్ లో సి సి రోడ్ల నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.64 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులు చేపట్టామని,అర్బన్ కాలనీ,శ్రీ రామ నగర్,ఎస్ టి కాలనీ లో నే కాక బాల కృష్ణా రెడ్డి నగర్ లో 5 లక్షలు,బిలాల్ మసీదు వద్ద 5 లక్షల రూపాయల తో రామాలయం రోడ్డు 5 లక్షలు,విద్యా నగర్ రోడ్డు 5 లక్షలు మొత్తం గా 64 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అర్బన్ కాలనీ లో 13 లక్షల తో సి సి రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఎస్ టి కాలనీ లో 10 లక్షల తో సి సి రోడ్లు, డ్రైన్ పనులు జరుగుతున్నాయి అన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోకరెడ్డి సహకారం తో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీ లో ని ప్రజలు తమ కృషి కి సహకారం అందించాలన్నారు.పట్టణం సుందరంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. పట్టణంలో రోడ్లు పారిశుధ్యం, డ్రైనేజి లు సక్రమంగా ఉంటేనే ప్రజా ఆరోగ్యం బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. డ్రైన్లల లో చెత్తా చెదారాలు ప్లాస్టిక్ వ్యర్థాలు వేయొద్దని కమిషనర్ రమణ బాబు పట్టణ ప్రజల కు విన్నవించారు.అట్లే మున్సిపాలిటీ పన్నుల బకాయిల ను వెంటనే చెల్లించి మున్సిపాలిటీ కి సహకరించాలని కోరారు. పట్టణంలో ని ఒంగోలు నంద్యాల రోడ్డు లో ని డివైడర్ ను కూడా సుందరికరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ శివారు ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేసేందుకు శాసన సభ్యులు తో కలిసి ఆయన సూచన ల మేరకు అభివృద్ధి పనులు చేపడతామన్నారు.పని చేసే వారి ని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## అట్టహాసంగా శ్రీ పరంజ్యోతి శ్రీ శక్తి వరం






**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

గిద్దలూరు పట్టణంలోని కుసుమహరనాథ స్వామి ఆలయం ఆవరణలో శ్రీ పరంజ్యోతి సేవాసమితి శ్రీ సౌజన్య దాసాజి ఆధ్వర్యంలో శ్రీ పరంజ్యోతి శ్రీ శక్తి వరం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ సెన్సార్ బోర్డు సభ్యురాలు, ప్రముఖ గాయని అరుణ సుబ్బారావు హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని దాదాపు 850 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సౌజన్య దాసాజీ మహిళలకు ప్రస్తుతం సామాజిక స్పృహ, ఆత్మాధిక అంశాలపై పలు అంశాలను బోధించారు. స్త్రీ శక్తి ప్రస్తుతం సమాజంలో స్త్రీకి ఉన్న ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరించి మహిళలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## 16న సనాతన ధర్మక్షయము – కలి ధర్మమయము పుస్తకావిష్కరణ



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 11**

ప్రముఖ కవి అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మము కలి ధర్మక్షయళము పుస్తకం ఆవిష్కరణ ఈనెల 16వ తేదీ జరుగుతుందని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తేళ్ళ అరుణ మాట్లాడుతూ 16వ తేదీన ఒంగోలు జిల్లా గ్రంథాలయంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడూరి వెంకటేశ్వరరావు పాల్గొంటారని ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందర రావు పుస్తక సమీక్ష చేస్తారని పేర్కొన్నారు. ఇంకా పలువురు సాహిత్య వేత్తలు విశిష్ట అతిథులుగా, గౌరవ అతిథులుగా పాల్గొంటారని ఆమె తెలిపారు. అదేవిధంగా సాహిత్య రంగంలో కృషిచేసిన పలువురికి ఆత్మీయ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సాహిత్య వేత్తలు, కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తేళ్ళ అరుణ విజ్ఞప్తి చేశారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, జిల్లా కోశాధికారి బీరం అరుణ, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

## 15, 16 న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మహాసభలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 11**

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( సిఐటియు) రాష్ట్ర 15వ మహాసభలు నవంబర్ 15, 16 తేదీలలో ఒంగోలు నగరంలో జరుగనున్నాయి అని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మహాసభ లోగోను యూనియన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఒంగోలు నగరంలో.. మునిసిపల్ యూనియన్ ఏర్పడి 40 సంవత్సరాల తర్వాత మొదటిసారిగ ఒంగోలు నగరంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి హుస్సేన్ , సిఐటియు నగర కన్వీనర్ టి. మహేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు.. జి నరసింహం, టి. విజయమ్మ, కే సామ్రాజ్యం, యు. కుమారి, కే మోహన్ రావు, వై రవికుమార్, ఆర్. శ్రీనివాసరావు, బి సుబ్బారావు, కే ఆనంద్, పోకల కోటేశ్వరరావు, అనిత, ఎం సింహాద్రి, భారతి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

*మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి*






**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 11**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం నాడు మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి వాటిని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. వ్యవసాయపరంగా ఎటువంటి సందేహాలు ఉన్న, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించడంతోపాటు అవసరమైన సలహాలు సూచనలు తీసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని ధనలక్ష్మి, రైతు సేవ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బాంబు పేలుడు విచారకరం

### మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతిని బిజెపి నాయకులుఅప్పిశెట్టి

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**



దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు దుర్ఘటన విచారకరమని ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సాను భూతిని తెలియ జేస్తున్నానని గిద్దలూరు బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారని ఆయన అన్నారు గాయపడి చికిత్స పొందుతున్న వారిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రసంగంలోకి దిగి ఘటన పై సమీక్షించి చర్యలకు ఉపక్రమించి దేశాన్ని అలర్ట్ చేశారని అప్పిశెట్టి పేర్కొన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని , ఎంతటి వారైనా శిక్ష పడేలా చూడాలన్నారు.

## కొమరోలు ప్రభుత్వ హైస్కూల్లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం.

### మొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఘన నివాళి.




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**

భారత స్వాతంత్ర సమరయోధులు, గొప్ప రచయిత ,సామాజికవేత్త, విద్యావేత్త ,భారతరత్న, మొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవం పురస్కరించుకొని కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా,,కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఈఓ 2 వెంకటరత్నం మాట్లాడుతూ దేశ విద్యాభివృద్ధిలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భారత స్వతంత్ర సమరయోధులుగా ,గొప్ప విద్యావేత్తగా ,గొప్ప రచయితగా, సామాజికవేత్తగా పేరు ప్రఖ్యాతులు గడించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ కేంద్ర మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసి దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారన్నారు. పలు రాష్ట్రాలలో ఉర్దూ విశ్వవిద్యాలయం నెలకొల్పి ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారాన్ని అందించి గౌరవించిందని గుర్తు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరావు మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు ,ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన బాటలో నడుస్తూ విద్యను ఆర్జించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రతి ఒక్కరు గొప్పగా చదువుకొని విద్యాపరంగా భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టవలసిన బాధ్యత నేటి విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు విస్వరూప చారి, మురళీకృష్ణ, శ్రీనివాస ప్రసాద్,,అరుణ్ కుమార్ ,రాజారావు ,తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి భారీగా బయలుదేరిన టిడిపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 11**



కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రం సి.ఎస్.పురం నుంచి పీసీపల్లి మండలం లింగన్నపల్లి గ్రామంనకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం భారీ ర్యాలీగా బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లింగన్నపల్లిలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో జెండాలు ఊపుతూ ఉత్సాహంగా భారీ ర్యాలీ నిర్వహించి బయలుదేరారు ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 50 ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం, మొదటిసారిగా వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గాన్ని ఎంపిక చేయడం శుభసూచకమని పేర్కొన్నారు. పార్క్ స్థాపనతో అనేక పరిశ్రమలు రూపుదిద్దుకోనున్నాయని, దాంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు.కనిగిరి అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిరంతరం చర్చలు జరిపి, కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు ర్యాలీలో బయలుదేరిన వారిలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, టిడిపి నాయకులు యన్ సి మాలకొండయ్య, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, అట్లూరి రామకృష్ణంరాజు, సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, వడ్లమాని నారాయణచారి, సంగిశెట్టి వీరయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల సత్యం, మండల రైతు సెల్ ఉపాధ్యక్షుడు గజ్జల కోటిరెడ్డి, మాజీ మండల ఐటీడీపీ అధ్యక్షులు మాదినేని శ్రీనివాసులు, ఇండ్ల శ్రీను, పోకల మాల్యాద్రి, సందలూరి బాల కాశయ్య, కువ్వారపు యేసు రత్నం, అన్నెబోయిన తిరుపతయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



# మానవ మనుగడకు అడవులు ఎంతో కీలకం

**అడవులతో విడదీయరాని బంధం ప్రతి మానవునికి**

**అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత**

**మానవుని జీవన విధానం అటవీ ప్రాంతం నుండే ప్రారంభం అయ్యింది అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అడవిలోని ప్రకృతి అందాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతాం**

**దిగువమెట్ట అటవీ ప్రాంతంలో " నలమల్ల వనవిహారిని" కార్తీక సమారాధన ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

అడవులకు మానవుని మనుగడకు విడదీయరానిబంధం ఉందని అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. గిద్దలూరు సమీపంలోని, దిగువమెట్ట నలమల్ల అటవీ ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక సమారాధన కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నలమల్ల వనవిహారిని ప్రారంభించారు. మొదటగా పవిత్రమైన కార్తీక మాసంలో ఉసిరిక మొక్కలను నాటారు. అనంతరం పర్యాటకుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన "వనవిహారీ" వుడెన్ కాటేజ్ లను ఆయన ప్రారంభించి పరిశీలించారు .ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అశోకరెడ్డి మాట్లాడుతూ మానవుని జీవన విధానం మానవుని జీవన శైలి ప్రకృతి నుండే ప్రారంభం అయ్యిందని ప్రకృతిలోని అందాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దెందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అడవులు, అందులో నివాసిస్తున వన్యప్రాణులు సంరక్షిస్తూనే నలమల్ల కీకారణ్యం నుంచి బాహ్య ప్రపంచంలోకి తీసుకువచ్చి జీవనం సాగించే కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. పూర్వానికి ఇప్పటికి అడవులు తరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అడవుల వలన పర్యావరణం మెరుపడుతుందని, జీవనవికాశానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అటవీ సంరక్షణ ఒక్క అటవీశాఖ వారిదే అని అనుకుకోడం పొరపాటని, అది మన అందరి భాద్యత అన్నారు. అటవీ ఉత్పత్తులు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలి తప్ప అడవిలో ని వృక్షాలను విచక్షణా రహితంగా నర్కటం కాదన్నారు. కానీ కొందరు అడవులను నరికి స్మగ్లింగ్ చేస్తున్నారని అట్టివారి పై కట్టిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు . 2047 నాటికి 50 శాతం అడవులని విస్తరింపచేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం అని, అడవులు మన జీవనవిధానానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. నాగార్జున సాగర్,శ్రీశైలం టైగర్ ప్రాజక్టు అడవుల్లో అధికారుల లెక్కల ప్రకారం 80




పెద్ద పులులు ఉన్నాయని, చిరుతలు మరి ఎక్కువగాఉన్నాయన్నారు, ఇక ఇతర వన్యప్రాణులు కూడా మన నలమల్ల అడవుల్లో ఉన్నాయన్నారు. నేడు మనం ప్రారంభించుకున్న నలమల్ల వనవిహారిని పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుందన్నారు, దీని పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే ఇక్కడ జంగిల్ సఫారీ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. ఏదైనా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తానే అప్పటి అటవీశాఖ మంత్రితో కల్సిపునాది రాయివేయటం జరిగిందని , కానీ సుమారు 7 సంవత్సరాల తరువాత నేనే వనవిహారిని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. మన నల్లమల అడవులు అమెజాన్ అడుల వలేకాకుండా పచ్చదనం పెంపొందేవిధంగా మనందరం కృషి చేయాలన్నారు . అడవులని నరకటం మానవమనుగడకే ముప్పు అన్నారు. అంతకు ముందు అటవీశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. కాకుండా అతివిలో కొద్దిసేపు అధికారులతో కలిసి



విహారించారు. ఒక్కో వృక్షం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్%ఇ% ఎఫ్ డి పి టి బి. విజయ్ కుమార్ , గిద్దలూరు డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి , అనురాగ్ జి విగ్నేష్ , తెలుగుదేశం నాయకులు దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, , సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

**ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్**





**పీసీపల్లి పెన్ పవర్ నవంబర్ 11**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలోని పీసీ పల్లి మండలంలోని గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో మధ్య, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల పార్కు ప్రారంభోత్సవానికి మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించి, ఏర్పాటు చేసిన సభావేదికలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం విజయవంతంగా పర్యటనను ముగించి బయలుదేరారు. పర్యటనకు ముందు, హెలిప్యాడ్, వి.ఐ.పి. రూట్, సభా వేదిక మరియు పార్కింగ్ ప్రాంతాలను జిల్లా ఎస్పీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. వేదిక, హెలిప్యాడ్ మరియు ప్రధాన మార్గాలపై సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బందోబస్తు విజయవంతంగా పూర్తి చేసినందుకు సభావేదిక, రూట్ మరియు ట్రాఫిక్ బాధ్యతలు నిర్వహించిన అధికారులు, బందోబస్తు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా పూర్తైందని తెలిపారు.

## ప్రభుత్వ మహిళాభివృద్ధి పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

**జిల్లా ప్రాజెక్టు అధికారి లక్ష్మీరెడ్డి**






**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 11**

రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం అందిస్తున్న పథకాలు, రాయితీలను అర్హులైన మహిళలు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ప్రాజెక్టు అధికారి లక్ష్మీరెడ్డి కోరారు. మంగళవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో వార్షిక కార్యాచరణ మరియు వ్యాపార అభివృద్ధి పథకాలపై 11 మండలాల సిబ్బంది, మండల సమాఖ్య ఈ సి మెంబర్ల కు మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా మహిళల అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. మహిళలు ఆయా పథకాలను సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని లక్ష్మీరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పొదిలి వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణ, సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహ రున్నిసా బేగం, కార్యదర్శి సులోచన, కోశాధికారి అరుణ తో పాటు వివిధ మండలాలకు చెందిన ఏ పి ఎం లు, జిల్లా ఐబి యాంకర్ పర్సన్ ఆదిశేషయ్య, మండలాల సమాఖ్య ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పబ్లిక్ పరీక్ష ల నిర్వహణకు తరగతి గదులను పరిశీలించిన విద్యాశాఖ అధికారులు

**జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పరిశీలన.**




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**

వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న టెన్త్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన తరగతి గదులను జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోటి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొమరోలు ,గిద్దలూరు, రాచర్ల మండలాల విద్యాశాఖ అధికారులు మంగళవారం కొమరోలు మండలంలోని పాఠశాలలను సందర్శించి పరిశీలించారు .గత ఏడాది కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు ,సర్వైట్ హై స్కూల్, నరేష్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించారు ఈ విద్యా సంవత్సరంలో వచ్చే ఏడాది మార్చిలో టెన్త్ పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో టెన్త్ పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా విద్యార్థులకు అనుకూలంగా ఉండే పాఠశాలలు తరగతి గదులలో నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా గత ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి వాటిలోని తరగతి గదులను పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారి మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారులు అశ్విని కుమార్ ,నాగభూషణ్ రెడ్డి, రాచర్ల మండల విద్యాశాఖ అధికారి గిరిధర శర్మ ,కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటరత్నంలతో కూడిన అధికారుల బృందం మంగళవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు, సర్వైట్ హై స్కూల్ ,నరేష్ రెడ్డి హై స్కూల్ లను సందర్శించి ఆ పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అనుకూలంగా ఉండే తరగతి గదులను పరిశీలించారు. ఆ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించి అంగీకార పత్రాలు పొందారు.

## చెరుకూరులో పొలం పిలోస్తుంది కార్యక్రమం






**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 11**

మండలంలోని చెరుకూరు ముండ్లమూరీ వారి పాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వి రాము మాట్లాడుతూ రబీ సీజన్లో మళ్ళీ రైతులకు సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రతి మంగళ బుధవారాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ లో రైతులకు శనగ విత్తనాలు 25శాతం రాయితీతో క్వింటాల్ రూ.5850.00 (రైతు కట్టవలసినది)చొప్పున కాక్ 2 జె జి 11 అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పేర్లు నమోదు చేసి, నగదు చెల్లించినచో మీ గ్రామాలలో పంపిణీ చేస్తామని తెలియజేసారు. శనగ వేసే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని ట్రై కోడెర్మా విరిడి పౌడర్ 8గ్రాములు విటా వాక్స్ పవర్ 1.5గ్రాములు లేదా టేబుకొనజోల్ 1.5గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి పట్టించి వేసుకోవడం ద్వారా వేరు కుళ్ళు తెగులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు, డి ఏ పి అన్ని రకాలు ఒకటేనని , అన్నింటిలో నత్రజని, భాస్వరం ఒకే మోతాదులో ఉంటాయి అని రైతులు అపోహ చెందవద్దని తెలిపారు.పొగాకు నారు మడులను పరిశీలించి రైతులు ఎవరూ నల్ల బెర్లి పొగాకు సాగు చేయకూడదు అని,సాగు చేసినచో వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడునని తెలియజేసారు.తెల్ల బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు.చెరుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వద్దే మాల్యాద్రి మాట్లాడుతూ చెరుకూరు పరిధిలోని అన్ని గ్రామాలకు రాబోయే రోజుల్లో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలియజేసారు. పశువైద్యఅధికారి పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 7% వడ్డీతో రైతులకు2 రెండు లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చునని, తెలిపారు.అలాగే వివిధ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో చెరుకురూ గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ సబీహ, కె . హరీష్ రెండు గ్రామాల పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 11**

మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లి ఆదేశాల మేరకు ఎం.హెచ్.పీ .ఎస్ మార్కాపురం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా భారతదేశ మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొర్లగడ్డ అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు స్వీట్లు పంచి కమిటీ సభ్యులు పంచిపెట్టారు. కమిటీ అధ్యక్షులు, టిడిపి టౌన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీల సంక్షేమ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి మార్కాపురం అధ్యక్షులు, టిడిపి టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్,గౌరవాధ్యక్షులు షేక్ తాజ్ హుస్సేన్, టిడిపి మైనారిటీ నాయకుడు మొగల్ షాకీర్, ఉపాధ్యక్షులు షేక్ కబీర్, సెక్రటరీ షేక్ సిలార్ ,కమిటీ అడ్వైజర్ సయ్యద్ షాదా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు షేక్ తౌఫిక్, మొగల్ జాకీర్, బీసీ సెల్ సభ్యులు అలీ తదితరులు పాల్గొని మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## జర్నలిస్టులకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**- పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 11**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్ అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ రవికుమార్, కో కన్వీనర్ చక్కా వెంకట కేశవరావు, జిల్లా ఆర్యవైశ్య జర్నలిస్టులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు మర్యాదపూర్వకంగా కలిసి సుధీర్ కుమార్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ సంఘం ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ రవికుమార్ ను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, సేవా రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జలదంకి వెంకటకృష్ణారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, కోశాధికారి రావి కింద లక్ష్మీనరసింహం, జెమిలి నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి చర్ల గ్రామ సచివాలయ సిబ్బంది బాధ్యత రాహిత్యం పై ఎంపీడీవో ఆగ్రహం





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**

కొమరోలు మండలం రెడ్డిచర్ల లోని గ్రామ సచివాలయ సిబ్బంది బాధితరహితంగా వ్యవహరిస్తున్నారని కొమరోలు ఎంపీడీవో సానికొమ్మ సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కొమరోలు ఎంపీడీవో సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు రెడ్డి చర్ల గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు .ఆ సందర్భంగా సచివాలయంలో ఏడు మంది సిబ్బంది ఉండవలసి ఉండగా అధికారులు సందర్శించిన సమయానికి వీఆర్వో, వెటర్నరీ అసిస్టెంట్ ,మహిళా పోలీస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ,వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే విధులలో కనిపించారు. రెడ్డి చర్ల గ్రామ సచివాలయానికి బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ఇన్చార్జి గా వ్యవహరిస్తున్నారు. దీనితో ఆయన బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయంలో ఉండగా, డిప్యూటీ ఎంపీడీవో ఫోన్ చేయటంతో వెంకటేశ్వర్ రెడ్డి రెడ్డిచర్లకు వచ్చారు .ఇక ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి గత నెల 30 ,31 తేదీలలో విధులకు హాజరు కాలేదని, అటెండెన్స్ రిజిస్టర్ లో సదరు రెండు రోజులకు సంతకాలు కూడా చేయలేదని, మంగళవారం కూడా ఆయన విధులకు హాజరు కాలేదని గుర్తించిన ఎంపీడీవో ప్రవీణ్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ రెడ్డికి అక్టోబర్ 30 ,31 తేదీలతోపాటు, ఈనెల 11వ తేదీకి కూడా జీతం నిలిపివేయాలని ఎంపీడీవో గ్రామ సచివాల ఇన్చార్జి కార్యదర్శి ఆదేశించారు. ఇక వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రభుత్వ సర్వేలు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, ఎంబీయూ సర్వే నామమాత్రంగా చేస్తున్నారని ఈ నెల 15 నాటికి 70 నుంచి 80 శాతం తప్పనిసరిగా చేయాలని అంటూ, 400 మందికి ఈ కేవైసీ చేయవలసి ఉండగా కేవలం ఇద్దరికే ఈకేవైసీ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వేలు నిర్వహించడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హెచ్చరించారు .ఇక డిజిటల్ అసిస్టెంట్ తాను గతంలో గ్రామ సచివాలయం సందర్శించిన రెండు పర్యాయాలలో కూడా ఆమె సెలవుల్లో ఉన్నారని ,ఈరోజు కూడా సెలవుల్లో ఉన్నట్లుగా సిబ్బంది చెప్పటంతో ఎంపీడీవో ఆమెపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాల కార్యాలయాలు పై అంతస్తులు నిర్వహిస్తున్నందువల్ల వృద్ధులు పై అంతస్తులోనికి ఎక్కేందుకు ఇబ్బందులు పడుతున్నారని ,అందువల్ల గ్రామ సచివాలయాల సిబ్బంది కిందికి వచ్చి వారికి సేవలు అందించాలని ఎంపీడీవో ఆదేశించారు.

## జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ ..సెలెక్షన్స్





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 11**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ప్రకాశం జిల్లా, ఆధ్వర్యం లో మంగళవారం డా .పి. ఆనంద్ మినీ స్టేడియం లో జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ , సెలెక్షన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్ బాల్, ఖో-ఖో, కబడ్డీ, వాలీ బాల్, క్రీడా కార్యక్రమాలు డా .పి. ఆనంద్ మినీ స్టేడియం లో డి.ఎస్.డి.ఓ, జి. రాజరాజేశ్వరి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డి. యస్.ఎ కోచెస్, కే. పాల్ కుమార్- ఫుట్ బాల్ కోచ్, పి. వేణు - బాక్సింగ్ కోచ్, డి.లక్ష్మీనారాయణ - ఖో-ఖో కోచ్, హేమంత్ కుమార్ బాడ్మింటన్ కోచ్, కే. సుధాకర్ క్రికెట్ కోచ్, ఆంజనేయులు- చెస్ కోచ్ పాల్గొన్నారని ఒక ప్రకటనలో డి.ఎస్.డి.ఓ జి. రాజరాజేశ్వరి తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 11**

విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు చంద్రయ్య నగర్ , సరస్వతి శిశు మందిర్, నెహ్రూనగర్ ఎక్స్టెన్షన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలదని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## ఉదయం 11 గంటల వరకు తెరుచుకోని కొమరోలు రైతు సేవా కేంద్రం తలుపులు

**యూరియా కొరకు పడిగాపులు కాయవలసి వచ్చిన రైతులు.**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**

కొమరోలు లోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం భవనం కింద గల రైతు సేవా కేంద్రం 2 సోమవారం ఉదయం 11 గంటల వరకు కూడా తెరువకపోవడంతో యూరియా ఎరువుల కొరకు కొరకు వచ్చిన రైతులు రైతు సేవా కేంద్రం ఎదురుగా పడిగాపులు కాయవలసి వచ్చింది. కొమరోలు రైతు సేవ కేంద్రం 2 పరిధిలోని రైతులు యూరియా ఎరువుల కొరకు సోమవారం ఉదయం 10 గంటలకు రైతు సేవా కేంద్రం వద్దకు చేరుకున్నారు. అయితే ఉదయం 11 కావస్తున్నా ,రైతు సేవా కేంద్రం తలుపులు తెరువకపోవడంతో రైతులు నిరసన వ్యక్తం చేస్తూ రైతు సేవ కేంద్రం ఎదురుగా గల ప్రైవేటు భవనం వద్ద కూర్చుని పడిగాపులు కాయవలసి వచ్చింది. సదరు సమాచారాన్ని తెలుసుకున్న పెన్ పవర్ ప్రతినిధి 11:30 గంటలకు రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లగా అప్పుడే రైతు సేవా కేంద్రం తెరిచిన అగ్రికల్చర్ అసిస్టెంట్ రవి రైతులకు యూరియా పంపిణీ చేస్తూ కనిపించారు. రైతు సేవా కేంద్రాన్ని ఆలస్యంగా తెరగడానికి గల కారణాలను ప్రశ్నించగా కొమరోలు చెందిన బలరాం అనే రైతు తన పొలంలో సాగు చేసిన వరి పంట తుఫాను ప్రభావానికి పూర్తిగా దెబ్బతిన్నదని అందువల్ల వచ్చి పరిశీలించాలని తెలియజేయడంతో తాను ఉదయం 9 గంటలకి రైతు పొలానికి వెళ్లాలని ఆ తరువాత గ్రామ సచివాలయానికి వెళ్లి ఫేస్ యాప్ వేసి రైతు సేవ కేంద్రానికి వెంటనే చేరుకున్నానని వివరించారు. రైతు సేవా కేంద్రానికి వచ్చిన రైతులందరికీ యూరియా ఎరువులు పంపిణీ చేస్తున్నట్లుగా రవి తెలిపారు.

## మార్కాపురం డివిజన్ సర్వే ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా షేక్ జమాల్ వలి.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**

మార్కాపురం డివిజన్ సర్వే ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా కొమరోలు ఇన్చార్జి మండల సర్వేయర్ షేక్ జమాల్ వలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మార్కాపురం డివిజన్ సర్వే ఉద్యోగుల సంఘం (ఏపీఎస్ఈఏ) కార్యవర్గ సమావేశం మార్కాపురంలో నిర్వహించారు ఆ సమావేశంలో మార్కాపురం డివిజన్ సర్వే ఉద్యోగుల సంఘానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సందర్భంగా కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి మండల సర్వేయర్ గా పనిచేస్తున్న షేక్ జమాల్ వలిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు .మార్కాపురం డివిజన్ సర్వే ఉద్యోగుల కార్యదర్శిగా ఎన్నికైన జమాల్ వలిని తాసిల్దార్ కార్యాలయ అధికారులు ,సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సర్వేయర్లు, తదితరులు అభినందించారు.



# నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకే

**పరిశ్రమల స్థాపన జటీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు**





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 11**

వెనుకపడిన పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గం లో, నిరుద్యోగసమస్య నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిరల కృషి చేస్తున్నారని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని గంగపాలెంలో 40.29ఎకరాల విస్తీర్ణంలో యం యస్ యం ఈ ఇండస్ట్రీయల్ పార్క్ కు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. గతంలో ఎవరు ముఖ్యమంత్రిగా పని చేసిన నిరుద్యోగంలో కురుకుపోయిన యువతకు ఉపాధి కల్పించడంలో చిన్నచూపు చూసారని అన్నారు. జగన్ పాలనలో పరిశ్రమలు అనేకం మూత పడ్డాయాని, కొత్త పరిశ్రమలు రాలేదని, వెలమందికి ఉద్యాగాలు అంటు మోసం చేసారని విమర్శించారు.నేడు గంగపాలెంలో శంకుస్థాపన చేసిన యం యస్ యం ఈ ఇండస్ట్రీయల్ పార్కులో ఉత్సాహవంతులైన పారిశ్రామిక వెత్తలకు ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు.పారిశ్రామిక పార్కుల్లో విద్యుత్, నీళ్లు, రహదారులు, కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తున్నాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండలపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, వేగినాటి శ్రీనివాస్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 12న కొమరోలులో వైసీపీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమాలను జయప్రదం చేయండి

**మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్సిపి చేపట్టిన ప్రజా ఉద్యమం.**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 10**

ప్రభుత్వ నూతన మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయుటకు చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12వ తేదీ బుధవారం కొమరోలు నిర్వహించే తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కొమరోలు వైసీపీ మండల కన్వీనర్ మేరిగ రవికుమార్, మండలంలోని వైసీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొమరోలు లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరిగ రవికుమార్ మాట్లాడుతూ, 2019-2024 మధ్యకాలంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పేద ,మధ్యతరగతి విద్యార్థులు, ప్రజల ప్రయోజనం కోసం జిల్లాల వారీగా 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి వాటి నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. నూతన మెడికల్ కాలేజీల వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా మెడికల్ చదువులు అందుబాటులోకి వస్తాయని, అంతేకాక పేద మధ్యతరగతి ప్రజలకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా కూడా నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులోకి రాగలదనే ఆశయంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలన ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. అయితే ప్రస్తుతం నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయుటకు ప్రయత్నిస్తున్నదని, తద్వారా పేద విద్యార్థులకు మెడికల్ చదువు అందనంత దూరంలో ఉంటుందని, ఫీజులు కూడా విపరీతంగా పెరిగి పేద విద్యార్థులపై, వారి తల్లిదండ్రులపై పెను భారం పడుతుందని ఆయన తెలిపారు . ఇక పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత నాణ్యమైన వైద్య సేవలు ఎండమావిగా మారగలవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అందులో భాగంగా ఈనెల 12 న కొమరోలు నిరసన కార్యక్రమాలు చేపట్టి తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించే కార్యక్రమాలు చేపట్టాలని ర వైసీపీ పిలుపునిచ్చిదని అన్నారు. ఆ మేరకు ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలకు గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో కొమరోలు తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసే కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. ఆ కార్యక్రమానికి కుందూరు నాగార్జున రెడ్డి ,జిల్లాస్థాయి వైసిపి నాయకులు, గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన వైసిపి నేతలు, శ్రేణులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కావున ఈనెల 12న కొమరోలు తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించే కార్యక్రమాలకు కొమరోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి వైసీపీ నేతలు,,కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి, కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని ,ఎం తిరుపతి రాజు,జాజం వెంకటరమణ ,మండల పరిషత్ కో ఆప్షన్ నెంబర్ షేక్ ఖాసిం సాహెబ్, మండల వైసీపీ నాయకులు సారే జనార్ధన్ నాయుడు, చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, , బంగారు రత్నాలు, గోల్కొండ అబ్దుల్ సుభాన్, అవినాష్, అల్లినగరం ఎంపీటీసీ , గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం, పలు గ్రామా పంచాయతీల సర్పంచ్ లు, వైసిపి నేతలు గుడిపాటి ప్రసాద్, ఉల్లాపు రామచంద్రుడు, సింగరయ్య, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ పథకంలో చేరిన నూతన ఉపాధ్యాయులు



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

గిద్దలూరులోని యు.టి.ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మండల ఆధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య అధ్యక్షత వహించారు. నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ల పంపిణీ తోపాటు వీరికి శాలరీ చేయుటకు అవసరమైన యాక్ట్-2 ఫామ్స్ ను కూడ అందజేశారు. ఈ సమావేశంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కుటుంబ సంక్షేమ పథకం వలన కలిగే ప్రయోజనాలను నూతన ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయులను , పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యులుగా చేర్పించడం జరిగింది. కుటుంబ సంక్షేమ పథకం రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం మాత్రమే నిర్వహిస్తుందని ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సుబ్బరాయుడు, సంఘ నాయకులు బాల వెంకటేశ్వర్లు, ఆవుల రాజు ,హకీం, మస్తాన్, వెంకటేశ్వర్ రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 లోగా పక్కా గృహాల మంజూరుకు దరఖాస్తులు వివరాలు అందజేయాలి.

**కొమరోలు హౌసింగ్ ఏఈ జి కృష్ణారెడ్డి**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 11**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్క గృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కొమరోలు హౌసింగ్ శాఖ ఏఈ జి కృష్ణారెడ్డి తెలిపారు. ఇందిరా ఆవాస్ యోజన పథకం 2.0 ద్వారా పక్కా గృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల కొరకు సైట్ సోమవారం ఓపెన్ అయిందని అందువల్ల లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు .లబ్ధిదారులు తమ సొంత స్థలాలను ఇందిరా ఆవాస్ యోజన పథకం 2.0 కొరకు నియమించిన తమ పరిధిలోని గ్రామ సచివాలయాల సర్వేయర్లతో సర్వే చేయించుకుని, అందుకు అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,జాబ్ కార్డుల జిరాక్స్ కాపీలను ,ఆదాయకుల ధ్రువీకరణ పత్రాలు తదితర ఆధారాలను సర్వేర్లకు అందజేసి పేర్లను సైట్ లో నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు కొమరోలు హౌసింగ్ కార్యాలయాన్ని సందర్శించి తెలుసుకోవాలని, ఈ నెల 30వ తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి తెలిపారు.

# టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఇంటూరి దిశా నిర్దేశం

**కందుకూరు త్వరలో ఎమ్మెస్ ఎంఈ పార్కు ఏర్పాటు -మాలకొండ దగ్గర 100 ఎకరాల్లో ఏర్పాటుకు సన్నాహాలు**

**మన అభివృద్ధిని చూసి, 2029 లో జనం తప్పక ఓట్లు వేస్తారు -అభివృద్ధి, పదవులు, బాధ్యతల్లో కుల మతాలకు అతీతంగా ముందుకు పోతున్నా**

**ప్రతిపక్షాల ప్రచారాలను బలంగా తిప్పికొట్టండి -సోషల్ మీడియాలో దూకుడు పెంచాలి**

**ఘనంగా సంస్థాగత కమిటీ అధ్యక్షులు, ఎన్నికల ఇన్చార్జిల ప్రమాణస్వీకారం**





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11:**

కందుకూరు నియోజకవర్గంలో యువత కలలను సాకారం చేయడానికి, పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో త్వరలో ఎమ్మెస్ ఎంఈ పార్కు ఏర్పాటు చేయబోతున్నట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. మాలకొండ పుణ్యక్షేత్రం సమీపంలో సుమారు 100 ఎకరాలలో దీనిని ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు మరియు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిబద్ధతతో పార్టీకి సేవలందిస్తామని, రాబోయే జనరల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పోరాడుతామని ఎమ్మెల్యే నాగేశ్వరావు వారందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , యువనేత నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో ఎంతోమంది పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారు అని తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో అదే స్పీడ్ లో, గత 40 ఏళ్లలో లేనివిధంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మన అభివృద్ధిని చూసి 2029లో ప్రజలు ఓట్లు వేసే విధంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. కుల మత రాజకీయాలతో సంబంధం లేకుండా పనులు చేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైసీపీ నాయకులు సైతం లబ్ధి పొందుతున్నారని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా త్వరలో కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిసి తీరుతుందని చెప్పారు. అలాగే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహాయ సహకారాలతో కందుకూరు పట్టణంలో రోడ్ల వెడల్పు జరుగుతోందని ఎమ్మెల్యే చెప్పారు. అడగటమే ఆలస్యంగా నిధులు కేటాయిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల వెడల్పు కార్యక్రమంలో స్థలాలు కోల్పోతామన్న బాధ వ్యాపారుల్లో ఉందని, వారికి కలిగే నష్టం కంటే ప్రజలకు మేలు జరుగుతుందన్న భావనలో వ్యాపారులు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సోమశిల కెనాల్ పూర్తి కావడంతో రాళ్లపాడు రైతుల కష్టాలు తీరిపోయాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

వైసిపి నాయకులు మనలో మనకు గొడవలు సృష్టించేలా చేస్తున్న కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ సహా మన నాయకులు పైన ఎవరైనా అవాకులు చవాకులు మాట్లాడితే వెంటనే స్పందించి వాటిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో జగన్ చేసిన దారుణాలు, ఈ ఏడాదిన్నరలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అలాగే కందుకూరు నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిపై సోషల్ మీడియా వేదికగా ప్రచారం పెంచాలని అన్నారు.

అభివృద్ధి పనులు, పదవులు, బాధ్యతల్లో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. గ్రామాల నుంచి ఎంతమంది నాయకులు, కార్యకర్తలు వచ్చినా, వారందరికీ ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 92 పంచాయతీల్లో గెలుపే లక్ష్యంగా ఇకనుంచి పార్టీ క్యాడర్ ముందుకు దూకాలని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్లలో వైసిపి చేసిన మోసాలు, అబద్ధాలు, దారుణాలు జనం ఇంకా పూర్తిగా మర్చిపోలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వాళ్ళు కనీసం నామినేషన్ వేయకుండా ప్రజలే అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వందకు వందశాతం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో గెలవబోతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర విద్యాశాఖ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నే రోశయ్య, ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటేశ్వర్లు, క్లస్టర్ యూనిట్ గ్రామ, వార్డు అధ్యక్షులు బూతులు ఏజెంట్లు పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11:**

కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఎమ్మెస్ఎంఇ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , ముఖ్యమంత్రి ని కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేస్తున్న ఎమ్మెస్ఎంఇ పార్కుల ద్వారా నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని, తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఈ పార్కు ఏర్పాటు చేస్తున్నారని, త్వరలో కందుకూరు నియోజకవర్గంలో కూడా ఇలాంటి పార్కు ఏర్పాటు కాబోతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైకాపా నిరసన ర్యాలీ



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11**

నేడు ఉదయం 10 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వైకాపా నిరసన ర్యాలీ ఉంటుందని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఓవీ రోడ్డు మీదుగా , డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహం సెంటర్ నుండి, తహసిల్దార్ ఆఫీసు సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమనికి నియోజకవర్గ రాష్ట్ర,జిల్లా, మండల,పట్టణ, గ్రామ అనుబంధ విభాగ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు , వార్డు ఇంచార్జి లు, వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, సోషల్ మీడియా సైనికులు, గ్రామ,వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు.

## పలుకూరులో పొలం పిలుస్తుంది



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11**

పలుకూరు, మహదేవపురం గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ శనగ పంటను పండించే రైతులకు రాయితీ పై విత్తనాలు అందించబడతాయని తెలిపారు. అవసరమైన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యానాధికారి జ్యోతి మాట్లాడుతూ జామాయిల్ మరియు సరుగుడు తోటలకు బదులుగా పామాయిల్ తోటలను పెంచాలని సూచించారు. ప్రభుత్వం నుండి రైతులకు ప్రోత్సాహకాలు మరియు రాయితీలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం

# జయంతి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11:**

కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలాన్ అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడిగా, తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ సలాం, షేక్ రూబీ, సయ్యద్ జియావుద్దీన్ షేక్ నజీర్, నజీర్, నాయబ్ రసూల్, షేక్ ఖలీల్, భాష, వలి భాష ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హలో దళిత్ - చలో ఢిల్లీ

**గౌడుపేరు మహేష్ మాదిగ**



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11:**

భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడి యావత్ భారతదేశ దళిత వ్యవస్థపై జరిగిన దాడిగా భావించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నవంబర్ 20న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న హలో దళిత్ చలో ఢిల్లీ మహా ధర్నాను జయప్రదం చేయాలని గౌడపేరు మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. పట్టణంలోని డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణమాల అయ్యన్న మాదిగ, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి గౌడపేరు కృష్ణ మాదిగ, హర్ష,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దూబగుంటలో దోమల స్వైర విహారం



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 11**

మూడు రోజుల నుండి 29వ వార్డు దూబగుంట ఎస్సీ కాలనీ లో బజారు లైట్లు వెలగట్లేదు అని, రోడ్లు పక్కన పిచ్చి మొక్కలు బాగా పెరిగి ఉన్నవి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దీంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ విద్యా కమిటీ చైర్మన్ పల్నాటి చెన్నయ్య అన్నారు. కనుక తక్షణమే మునిసిపాలిటీ అధికారులు బజార్ లైట్లు వేసి పిచ్చి మొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. ఇటీవల తుఫాను కారణంగా రెండు ట్రాన్స్ఫార్మర్లు ఒక ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురి కావడంతో లోడంత ఒకే ట్రాన్స్ఫార్మర్ పడటం తో విద్యుత్ కు తీవ్ర అంతరాయం కలుగుతుందని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు.

## మలుపులో పిచ్చి మొక్కలు తొలగింపు

# పెన్ పవర్ కథనానికి స్పందన




PEN POWER 24 NEWS
PEN POWER
పెన్ పవర్ తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
PEN POWER DIGITAL
पेन पवर

## మలుపులలో పిచ్చి మొక్కలు..

### వాహనదారులు ఇక్కట్లు

వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 8

మాలకొండ దేవస్థానంలో కొండ పైకి ఎక్కే ఘాట్ రోడ్డు పక్కన మలుపులలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి రోడ్డుకు మీదకు వచ్చాయి. దీంతో వాహనాలు ఎక్కే టప్పుడు దిగేటప్పుడు మలుపులలో వాహనాలు కనిపించక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనం దగ్గరకు వచ్చే వరకు కనిపించడం లేదని ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని వాహనదారులు చెబుతున్నారు. ఆలయ అధికారులు స్పందించి మలుపులో ఎదురొచ్చే వాహనాలు కనిపించే విధంగా పిచ్చి మొక్కలు తొలగించాలని కోరుతున్నారు.

**మాలకొండ ఆదాయం ...:** మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 11,85,751 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ చంద్రశేఖర్ ఒ ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

epaperpenpower.in
09 Nov 2025 - Page 6




**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 11**

మాలకొండ దేవస్థానంలో కొండపైకి ఎక్కే ఘాట్ రోడ్డు పక్కన మలుపులో దట్టంగా పెరిగి రోడ్డు మీద కు వచ్చిన పిచ్చి మొక్కలను మాలకొండ దేవస్థాన ఆలయ అధికారులు మంగళవారం జేసీబీతో తొలగించారు. మలుపులలో పిచ్చి మొక్కలు.. వాహనదారులకు ఇక్కట్లు అనే కథనం ఈనెల 9న పెన్ పవర్ లో వచ్చిన కథనానికి ఆలయ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పెన్ పవర్ తో మాట్లాడుతూ కొండపైకి వచ్చే వాహనదారుల రాకపోకులకు అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించినట్లు తెలిపారు. వాహనదారులు కొండపైకి ఎక్కి దిగేటప్పుడు వాహనాలు కనిపించక తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలను నివారించేందుకు మలుపులలో మొక్కలను తొలగించినట్లు తెలిపారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన అన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# త్రిపురాంతకం,లేళ్లపల్లిలో వ్యవసాయ అధికారులు పంటల పరిశీలన

## రైతులకు నల్లిపురుగు నివారణ సూచనలు -వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి






**త్రిపురాంతకం పెన్ పవర్ నవంబర్ 11**

త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం మరియు లేళ్లపల్లి గ్రామాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ మరియు మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రమణ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. .అలాగే లేళ్లపల్లి గ్రామంలో కంది, మిరప పంటలను పరిశీలించటం జరిగింది. మిరప పంట లో పంటలో నల్లిని గమనించారు, నల్లి నివారణకు ముందస్తు చర్యగా పసుపు, బ్లూ రంగు జిగురు అట్టలు తగిలించు కోవాలి అని సూచించారు . దాని వలన కొంత వరుకు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు, అదే విధంగా మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉధృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి త్రిపురాంతకం గ్రామంలో వరి పంట ను పరిశీలించటం జరిగింది. వరి పంటలో కాండం కుళ్ళు తెగ్గులు, అగ్గి తెగులను గమనించటం జరిగింది. కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు హెక్సకోనజోలే 2.5 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.పంటలో అగ్గి తెగులు ఎక్కువ గా ఉన్నట్లయితే ట్రైసైక్లోజోల్ 75% %ఇఆ% ను ఎకరానికి 125 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని సూచించటం జరిగింది. అదే విధముగా రబీ సాగు చేసే రైతులకు మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు 30% సబ్సిడీ అని తెలిపారు. ధర కిలో 98 రూపాయలు అని తెలపటం జరిగింది. కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ అబిద్ హుస్సేన్ ,పర్వీన్ బేగం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏలీయా, ఐ సి ర్ పి లు మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు పిడిసిసి బ్యాంక్ ఉద్యోగుల ఒక రోజు వేతనం విరాళం

**– సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేసిన బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ కామేపల్లి**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 11**

ఏపీలో సంభవించిన మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు, ప్రజలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు వారి ఒక రోజు వేతనం రూ. 5,24,092/- లను సిఎంఆర్ఎఫ్ కు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సమక్షం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెక్ ను అందజేశారు. విపత్తు సమయములో రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత ఇచ్చేందుకు ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు ముందు ఉంటారని బ్యాంకు పర్సన్ ఇన్చార్జ్ కామేపల్లి సీతారామయ్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**గిద్దలూరువాసితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు**

**కనిగిరిలో జరిగిన ఎం. ఎన్.ఎం.సభలో సీఎం తో మాట్లాడిన గిద్దలూరు యువకుడు అనుదీప్**

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 11**

ఎం.ఎన్.ఎం.ఈలకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీఇచ్చారు. మంగళవారం నాడు కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం, మాలకొండ గ్రామంలో జరిగిన ఎం. ఎన్. ఎం.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గిద్దలూరు యువకుడు తవ్వా అనుదీప్ కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనుదీప్ సీఎం తో మాట్లాడారు. గిద్దలూరుకు సమీపంలోని మోడంపల్లె వద్ద ఏ.పి.ఐ.ఐ.సి ఇండ్రస్ట్రీ ఏరియాలో పెప్ బాటిల్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నట్లు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అనుదీప్ కుటుంబ సభ్యులు ఉద్యోగం చేయమంటే. ఉద్యోగం చేస్తే కేవలం జీతం మాత్రమే వస్తుందనుకోకుండా, అను దీప్ మాత్రం ఇండ్రస్టీ పెట్టి 10 మందికి ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా నీవు ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళి ఇండ్రస్టీని ప్రారంభించాలని సూచించారు. అంతేకాకుండా ఇండ్రస్టీలు ఏర్పాటు చేసేందుకు అందరూ ముందుకు రావాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కావాల్సిన మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్ సదుపాయాలు అన్ని కల్పిస్తామన్నారు. ఎం.ఎస్.ఎం. ఈ లకు సహకారం అందించే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం నీవు ఏర్పాటు చేసే ఇండ్రస్టీ గురించి నేను మరలా తెలుసుకుంటానని తెలిపి అనుదీపు ను సీఎం అభినందించారు.




## రాష్ట్రస్థాయి జానపద నృత్యంలో విజేతగా

# కేజీబీవీ హిందీ ఉపాధ్యాయురాలు టి.అనిత

**అభినందించిన ప్రిన్సిపాల్ షేక్ రేష్మ**



**సి.ఎస్.పురం, పెన్ పవర్ నవంబర్ 11**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)



హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న టి. అనిత రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటుతూ అందరి ప్రశంసలు పొందారు. నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా, అందులో జానపద నృత్య విభాగంలో టి. అనిత తన అద్భుతమైన ఫోక్ డాన్స్ ప్రదర్శనతో నృత్య ప్రదర్శనలు జానపద నృత్యంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు.తన సృజనాత్మకత, నృత్యనైపుణ్యంతో మిగతా పోటీదారులను వెనక్కి నెట్టి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా అధికారులు టి. అనితకు ప్రశంసాపత్రం, మేమెంటో అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ మా ఉపాధ్యాయురాలు అనిత కృషి, నిబద్ధత, కళాప్రతిభకు ఈ విజయం చక్కని నిదర్శనం. ఆమె సాధన విద్యార్థినీలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు అనిత విజయంపై విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయి వేదికపై కేజీబీవీ పేరు ప్రతిధ్వనించడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# చెన్నపునాయునిపల్లిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 11**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపుమేరకు మండల వైసిపి అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి సూచనలతో మండలంలోని చెన్నపునాయునిపల్లిలో వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ప్రజలకు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రభుత్వము ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని, ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం దూరమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెరుగు సుబ్బరామయ్య, సర్పంచ్ యనమల పెద్ద సుబ్బయ్య, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ గౌస్, గ్రామ పార్టీ అధ్యక్షులు యనమల నాగరాజు, షేక్ నాయబ్ రసూల్, నారిశెట్టి వెంకటసుబ్బయ్య, యనమల రఘురామయ్య, చెంగలయ్య, యనమల నాగరాజు, చింతల పూడి తిరుపతయ్య, గంగిపోగు రమేష్, గంగిపోగు నాగమ్మ, గంగిపోగు దేవమ్మ, లక్కిపోగు మరియదాసు, పట్టపు మరియదాసు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి పార్టీ చేయబోయే ప్రజాఉద్యమం జయప్రదం చేయండి

**వైసీపీ పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి**



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 11**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలే జీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ యర్రగొండపాలెం పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లి తాసిల్దారు గారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కావున మండల వైయస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,బూత్ కన్వీనర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు,వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి మహిళా విభాగం సభ్యులు,సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, అందరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామ.

## చాన్విక పుట్టినరోజు మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ

**మన్నేపల్లి శ్రీనివాసులు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 11**

మండల కేంద్రంలోని వి.ఆర్. నగర్ అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు కుమార్తె శాన్విక పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి పీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మన్నేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో చాన్విక పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మాలధారణ స్వాములకు భిక్షవసతి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు పూజా కార్యక్రమం అనంతరం మాలధారణ స్వాములు మన్నేపల్లి శ్రీనివాసులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి శాన్విక కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యన్ సి మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, పోకల మాల్యాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, గ్రంధి హేమ సుందరం, హరి, చిరంజీవి , మాలధారణ స్వాములు, భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

## గుడి కన్నా బడి పదిలం అన్నారు ఆనాటి పెద్దలు




**దొనకొండ నవంబర్ 11 పెన్ పవర్**

మండలంలోని పోలేపల్లి లో ఈ రోజు మండల పరిషత్ ఆదర్శ ప్రాధమిక పాఠశాల పోలేపల్లి నందు జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశంలో ప్రతి సంవత్సరం ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖమంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన రోజు నవంబరు 11ను జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకొవడం జరుగుతుంది అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అదిమూలపు ప్రభుదాసు మాట్లాడుతూ గుడి కన్నాబడి పదిలం అన్నారు ఆనాటి పెద్దలు అటువంటి బడినే మనమే ఆదరించి బాగు చేసుకుంటే భావితరాలకు ఉపయోగమని గట్టిగా సంకల్పించారు దేశ నాయకులను స్మరించుకోవడం మన బాధ్యత అని దేశ నాయకుల త్యాగం గుర్తించుకోవాలని వారి అడుగుజాడలలో నడవాలని ఆయన తెలిపినారు. ఈకార్యక్రమములొ పాఠశాల ఉపాధ్యయుని పి.పావని పాఠశాల సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ చాలా అవసరం-జొన్నలగడ్డ రాంబాబు





**గోపాలపురం,పెన్ పవర్ నవంబర్ 11:**ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానవతా మండల చైర్మన్ రాంబాబు అన్నారు.మండలంలోని చిట్యాల గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు.ఏలూరు ఆశ్ర%శ్రీ% ఆసుపత్రి సహకారంతో ఏర్పడి చేసిన ఈ శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రాజా మనోహర్,ఏఎస్వో జోడాల వెంకట,సీఆర్పీ కొయ్య నాగరాజు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జనార్ధన స్వామి వారి దర్శనానికి ఇతర రాష్ట్రాలనుండి పోటేత్తిన భక్తులు







**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు.కార్తీకమాసం విశిష్టతను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని ఉన్న వివిధ ప్రాంతాలైన కోరుకొండ, విజయవాడ, హైదరాబాద్ నగరాలనుండి భక్తులు విచ్చేసి మండల కేంద్రమైన ఆలమూరులోని వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారిని దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు స్వాగతించి గా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్టించబడ్డ ఈ దేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకున్నామని మహిళలు వ్యాఖ్యానించారు. స్వయంభుగా వెలసిన జనార్ధన్వామిని దర్శించుకోవడం ఆనందంగా భావిస్తున్నానని భక్తులు తెలిపారు.

## అత్యవసరంలో శక్తి యాప్ మహాయుధం



*** అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి**

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 11:**మహిళల పాలిట శక్తి యాప్ అత్యవసర సమయాల్లో మహా ఆయుధంగా ఉంటుందని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి నరసింహమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీఐ నరసింహమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలికల రక్షణ కోసం ప్రతి పాఠశాలలోనూ శక్తి టీం ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా యాంటీ ర్యాగింగ్ నివారించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు నిషేధమని చట్టాన్ని ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పమన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి రవాణా వినియోగం వంటి వాటికి యువత దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహర్షి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత





**ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**

**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 11 :** జిల్లాలో ఉన్న ప్రత్యేక వనరులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి పెదఈర్లపాడు నుంచి కాకినాడ జిల్లాలో నాలుగు ఎంఎస్ఎంఈలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. జిల్లా పరిశ్రమలు, ఏపీఐఐసీ ఆధ్వర్యంలో స్థానిక ఏడీబీ రోడ్డులో మంగళవారం నిర్వహించిన పరిశ్రమలు – ఉపాధి కల్పన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కూడా పెట్టుబడుల నిమిత్తం విదేశాల్లో పర్యటించారన్నారు. ఈ పర్యటనల ద్వారా రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నారని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 7.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నట్లు ఆయన తెలిపారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమనే విషయాన్ని గుర్తించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళు_ందన్నారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాలసీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా అందిస్తూ పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ అవకాశాన్ని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22 జిల్లాల్లో ప్రారంభిస్తున్న ఎంఎస్ఎంఈలలో భాగంగా మన జిల్లాలో నాలుగు పరిశ్రమలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిని కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేలా వివిధ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, అమరావతికి క్వాంటం వ్యాలీ, విశాఖపట్టణానికి ప్రసిద్ధ గూగుల్ వంటి ప్రసిద్ధ సంస్థలు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని, రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చే లక్ష్యంతో ఈ నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో 45 దేశాల ప్రతినిధులతో పెద్ద ఎత్తున సమ్మిట్ నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, కూటమి నాయకులు నిమ్మకాయల రంగనాగ్, బోళ్ళ వెంకటరమణ, రంధి సత్యనారాయణ, తూతిక రాజు, నూనె రామారావు, అడబాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వాలు కాలువను పరిశీలించిన ఇరిగేషన్ ఎస్ ఈ గోపీనాథ్.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్, 11:**కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా ముక్కోలు బెడ్ రెగ్యులేటర్ వద్ద వాలు కాలువ వద్ద క్రాస్ బండ్ కొట్టుకుపోయింది. దీన్ని మంగళవారం ధవలేశ్వరం ఇరిగేషన్ ఎస్ ఈ గోపీనాథ్ పరిశీలించారు. జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అదేశాలు మేరకు ఏలేరు ప్రాజెక్ట్ ఏమిటి చైర్మన్ బస్వా వీరబాబు తో కలిసి ఏలేరు వాలు కాలువ వెంబడి ఉన్న గట్లను శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే నెహ్రూ ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందన్నారు . ఇరిగేషన్ డి ఈ, రవికుమార్ ను కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ముక్కోలు గ్రామ సర్పంచ్ జ్యోతుల రాంబాబు ఇరిగేషన్ ఏఈ, వై శ్రీనివాస్ అనపర్తి సూరిబాబు తదితరులు ఉన్నారు.

## దాలిపాడు ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సివిల్ సర్వీసెస్ అధికారులు





**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 11:** మండలంలో పర్యటిస్తున్న ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు మంగళవారం దాలిపాడు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.
దాలిపాడు లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిల యొక్క కల్చరల్ ఏక్టివిస్ ను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినిలతో పాటు దింసా నృత్యంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందుచున్న సౌకర్యాలని అడిగి తెలుసుకున్నారు. ట్రైనీ అధికారులందరికీ అల్పాహారం అందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సివిల్ సర్వీసెస్ అధికారులను సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో సివిల్ సర్వీసెస్ అధికారులు గ్రూప్ ఫోటో తీయించుకున్నారు. విద్యార్థినుల, ఉపాధ్యాయుల అభిమానానికి అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాలిపాడు సర్పంచ్ కే.వెంకయ్యమ్మ, ఎంపీటీసీ వలాల విశ్వమ్మ,ఎంపీడీవో కే.బాపన్న దొర, మండల తహసిల్దార్ పి. వేణుగోపాల్, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, దాలిపాడు సచివాలయం ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలి-ప్రసంగి రాజు




**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 11**
గ్రామపంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా స్థానికంగా ఉండే అధికారులు కృషి చేయాలనిఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పంచాయతీ వనరుల జిల్లా ట్రైనింగ్ మేనేజర్ జి ప్రసంగి రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో మండలంలోని గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ వనరుల పెంపు రికార్డు నిర్వహణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. కేవలం ఆర్థిక సంఘం నిధులు, ఇంటి పన్నులు, కుళాయి పన్నుల పై వచ్చే ఆదాయంతోనే పంచాయతీని నడపడం కాదని, గ్రామంలో ఆదాయ వనరులు అన్వేషించి వాటి ద్వారా పంచాయతీ ఆదాయం పెరిగే విధంగా చూడాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న వసతులు, వనరులను తెలుసుకొని వాటి ద్వారా ఆదాయ మార్గాలను అన్వేషించాలన్నారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానికంగా వచ్చే ఆదాయంతో తామే పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## వైజాగ్ కు ఐటీ కంపెనీల క్యూ




**విశాఖపట్టణం, నవంబర్ 11, పెన్ పవర్:** : విశాఖపట్నం ఐటీ హబ్‌గా, ఏఐ సిటీగా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. గూగుల్, టీసీఎస్ వంటి సంస్థలు రాకతో నగరంలో స్థిరాస్తికి డిమాండ్ పెరిగింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాయి. ఈ నెల 14-16 తేదీల్లో వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025 స్థిరాస్తి రంగంపై అవగాహన కల్పించనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగరతీర నగరం విశాఖపట్నంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. నగరాన్ని ఐటీ హబ్‌గా, ఏఐ సిటీగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలతో పాటుగా మరొకిన్ని సంస్థలు విశాఖపట్నంలో కంపీనలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. మరికొన్ని ఐటీ కంపెనీలు కూడా విశాఖపట్నంవైపు చూస్తున్నారు. గత నెలలో గూగుల్ డేటా సెంటర్ ఎంవోయూతో విశాఖపట్నం దశ తిరిగింది. విశాఖపట్నం కేంద్రం ఐటీ కంపెనీలు, పర్యాటక, సేవారంగ సంస్థలు త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ క్రమంలో చాలామంది నగరంలో స్థిర నివాసం కోసం చూస్తున్నారు. నగరంలో రియల్ బూమ్ వచ్చింది.. స్థిరాస్తి రంగం కూడా నగరానికి అన్ని వైపులా విస్తరిస్తోంది.విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతుండటంతో, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానుండటంతో, ప్రజలు స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికి స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. దీంతో ఉత్తరాంధ్రలో నిర్మాణ రంగం పుంజుకుంది.. రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగింది. నగరంలో అన్ని ప్రాంతాల్లోనూ కొత్త నిర్మాణాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం అపార్టుమెంట్లలో పది వేలకు పైగా ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధరలు రూ.35 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉన్నాయి. విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది. సొంతంగా ఇల్లు కట్టుకోవాలనుకునే వారి కోసం ఉత్తరాంధ్రలో 50 వేలకు పైగా ఖాళీ స్థలాలు సిద్ధంగా ఉన్నాయి. నరెడ్కో (జాతీయ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) గుర్తింపు పొందిన పలువురు బిల్డర్లు, అందుబాటు ధరల్లో గృహ సముదాయాలను నిర్మిస్తున్నారు.విశాఖపట్నంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025 పేరుతో ఒక ప్రత్యేకమైన స్థిరాస్తి ప్రదర్శన జరగనుంది. నరెడ్కో ఆధ్వర్యంలో గాదిరాజు ప్యాలెస్‌లో జరిగే ఈ కార్యక్రమంలో, సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చే దేశ, విదేశీయులకు విశాఖపట్నం స్థిరాస్తి రంగంపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల ప్రాజెక్టుల వివరాలను పండగ వాతావరణంలో అందించనున్నారు. ఈ వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025లో భాగంగా, జీఎంఆర్ ఆధ్వర్యంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నమూనాను ఒక భారీ స్టాల్‌లో ప్రదర్శిస్తారు.అలాగే, భోగాపురం ఏరియా డెవలప్‌మెంట్ కింద ఆ పరిసర ప్రాంతాల్లోని స్థిరాస్తి ప్రాజెక్టులను కూడా పరిచయం చేస్తారు. వీఎంఆర్‌డీఏ, మెట్రో ప్రాజెక్టులకు కూడా ఈ ప్రదర్శనలో ప్రత్యేక స్థానం కల్పించారు. ప్రతి గంటకు లక్కీ డ్రాలు నిర్వహిస్తారు. ఈ డ్రాలలో బైకుల్ని బహుమతులుగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ, యూబీఐ, ఎల్‌ఐసీ, బ్యాంకు ఆఫ్ బరోడా వంటి ప్రముఖ బ్యాంకులు పాల్గొంటున్నాయి. ప్రదర్శనలో 60కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు.ఈ ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఇళ్లు మాత్రమే కాదు విశాఖపట్నంలో భూముల్ని కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే చాలామంది నగరంలో భూముల కొనుగోలు చేయగా.. మరికొందరు కొనుగోలు చేసే పనిలో ఉన్నారు. విశాఖపట్నంలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, ఆనందపురం, మధువాడ, అక్కయ్యపాలెం వంటి చాలా ప్రాంతాల్లో భూములకు డిమాండ్ పెరిగింది. అలాగే నగరంలోని పలు ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు జనాలు ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తానికి విశాఖపట్నంలో భూమి, ఫ్లాట్లు ఉంటే చాలు వాళ్ల పంట పండినట్లే.

## అన్నవరంలో తిరుమల తరహా సేవలు

**కాకినాడ, నవంబర్ 11, పెన్ పవర్:** తిరుమల తరహాలోనే అన్నవరం సత్యదేవుని ఆలయంలోనూ భక్తులకు సేవ చేసే అవకాశం కల్పిస్తున్నారు. కార్తీక మాసం సందర్భంగా 5,225 మందికి పైగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 200 మంది వాలంటీర్లు అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ వంటి పనుల్లో తోడ్పడుతున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనుకునేవారు ఆలయ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆలయం, అనుబంధ ఆలయాలలో భక్తులు సేవ చేసే అవకాశం కల్పిస్తోంది టీటీడీ. ఇదే తరహాలో రాష్ట్రంలో ప్రధాన ఆలయాల్లో కూడా సేవకు అవకాశం కల్పిస్తోంది. అన్నవరం సత్యదేవుని ఆలయంలో కూడా సేవలందించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఏకంగా 5,225 మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం విశేషం. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో ప్రతిరోజూ సుమారు 200 మంది వాలంటీర్లు సేవలు అందిస్తున్నారు. భక్తులు 25, 50, 100 మందితో బృందాలుగా ఏర్పడి సేవలు అందిస్తున్నారుఈ వాలంటీర్ల సేవలు అన్నవరం ఆలయ నిర్వహణకు ఎంతో తోడ్పడుతున్నాయి. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో వీరి పాత్ర కీలకం. అధికారులు వీరిని ఆలయ ప్రధాన సేవలు, అన్నదానం, భక్తులకు మంచినీటి సరఫరా, క్యూలైన్లలో సేవలందించేందుకు కేటాయిస్తున్నారు. బృందాలుగా ఏర్పడిన వాలంటీర్లకు వారి విధుల గురించి ముందుగానే తెలియజేస్తున్నారు. రోజువారీ పనులు, భక్తుల రద్దీ, పండుగల సమయంలో అవసరమయ్యే వాలంటీర్ల సంఖ్యను అధికారులు అంచనా వేసి, ఆ మేరకు వారికి సమాచారం అందిస్తారు. దీనివల్ల సేవా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. రాబోయే రోజుల్లో సేవకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.అన్నవరం సత్యదేవుడి ఆలయంలో భక్తులకు సేవ చేయాలనుకునే సేవకులు ఆలయం వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆసక్తి ఉన్న తెలుగు రాష్ట్రాల భక్తులు వెంటనే.. %ష్ట్రజూ:///ఒఒఒ.ఖఅఝుఝుతీఝఎ నవఝుర్ఫ్ఝుఅఝఎ.ఒశీఎ% వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. అక్కడ %ూవఝు =వస్త్రఱర్‌తీఫ్‌ఱశీఅ% ఆప్షన్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకుంటే సరిపోతుంది. 'భక్తులు సేవ పేరు, ఎన్ని రోజులు, బృందాలుగా, వ్యక్తిగతంగా సేవ చేస్తారా, ఎందరు సభ్యులు, అన్నదానం, రద్దీ' తదితర అంశాలు.. ఎక్కడ సేవ చేయాలనుకుంటున్నారో కూడా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. టీమ్ ప్రతినిధి ఫోటో, ఐడీ కార్డు, పేరు, డేట్ ఆఫ్ బర్త్, వయసు, మొబైల్ నంబర్, ఫిట్‌గా ఉన్నారా లేదా, అడ్రస్ వంటి పూర్తి వివరాలు నమోదు చేయాలి. టీమ్‌లుగా సేవ చేయాలనుకుంటే కనుక.. టీమ్ సభ్యుల పేర్లు, వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది. భక్తులు నమోదు చేసిన వివరాలు పరిశీలించిన అనంతరం ఆలయ గుర్తింపుకార్డు అందజేస్తారు. భక్తులకు సేవ చేయాలనుకునే సేవకులు నేరుగా ఆలయానికి వచ్చి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలియజేశారు. భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అన్నవరం మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన ప్రధాన ఆలయాల్లో కూడా ఇలాగే సేవకులుగా సేవ చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నారు.

# 35 శాతం ఎమ్మెల్యేలు గీత దాటేసారా

**విజయవాడ, నవంబర్ 11 పెన్ పవర్:**



తెలుగుదేశం పార్టీ నలభై ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉంది. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలో క్రమశిక్షణ కట్టు తప్పుతుంది. కొత్త వాళ్లను ఎంపిక చేయడం తాను చేసిన తప్పా? అన్న చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లో కొంత మాత్రమే నిజముంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలోనూ ఎన్టీఆర్ ఎందరో కొత్త వాళ్లకు రాజకీయంగా అవకాశం కల్పించారు. అప్పుడు కూడా పార్టీ లైన్ ఎవరూ దాటే ప్రయత్నం చేయలేదు. 1995లో చంద్రబాబు పార్టీని తన చేతుల్లోకి తీసుకున్న తర్వాత కూడా తటస్థులంటూ కొత్త వారికి టిక్కెట్లు ఇవ్వడం జరిగాయి. ఆ ప్రయోగమూ విఫలం కాలేదు. కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం ఎమ్మెల్యేలు అందులోనూ కొత్తగా మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే కట్టుతప్పుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ క్రమశిక్షణ చర్యలను తీసుకునే పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం లేదన్నది వాస్తవం. కొలికపూడి శ్రీనివాసరావు నుంచి మొదలుపెడితే ఎవరూ ఏమీ తక్కువ కాదన్నట్లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, తంబళ్లపల్లి ఇన్ ఛార్జి జయప్రకాష్ రెడ్డి ఇలా ఒక్కరు కాదు.. అనేక మంది యువ ఎమ్మెల్యేలు అనేక వివాదాల్లో వరసగా చిక్కుకుంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడంతో వాటిని సంపాదించుకునేందుకు తపన పడే వారి సంఖ్య ఎక్కువగా కననపడుతుంది. అందులోనూ ఇసుక, మద్యం వంటి అంశాల్లోనూ ఎమ్మెల్యేల జోక్యం ఉండటంతో అధినాయకత్వానికి తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. వారిని ఆపడం ఎలాగో తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి కూడా అంతు చిక్కని సమస్యగా మారింది. అపార రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు సయితం ఏమీ చేయలని పరిస్థితుల్లో ఉన్నారు.. ఇక తాజాగా 48 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లోనూ పాల్గొనడం లేదంటే ఏ రేంజ్ లో వారి ధిక్కార స్వరం వినిపపడుతుందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నడూ లేనిది తెలుగుదేశం పార్టీలో ఇలాంటి పరిస్థితి రావడానికి నాయకత్వం యాభై శాతం కారణమయితే.. ఎన్నికల్లో పెరిగిపోయిన విపరీతమైన ఖర్చు కూడా మరొక కారణంగా చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నా 48 మంది ఎమ్మెల్యేలు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారంటే నాయకత్వాన్ని కేర్ చేయకపోవడమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఇది రానున్న ప్రమాదానికి సంకేతాలుగానేన చెప్పాలి. ఉన్న 135 ఎమ్మెల్యేల్లో 48 మంది ఎమ్మెల్యేలంటే 38 శాతం అస్సలు ప్రభుత్వాన్ని పార్టీని పట్టించుకోలేదనే భావించాలి. వీరంతా సొంత పనులు, వ్యాపారాలకు మాత్రమే పరిమితమయ్యారు. టీడీపీకి నిజంగా ఇది వేకప్ కాల్. దీని నుంచి బయట పడకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం అని నాన్చకుండా సీరియస్ యాక్షన్ దిగాలని పార్టీ క్యాడర్ కోరుకుంటుంది.

### సరైనా సమయంలో సరైన నిర్ణయం

తిరువూరు వివాదంలో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కమిటీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చింది. ఇది ఊహించని విషయమేమీ కాదు. కొలికపూడికి వివాదమూ కొత్తేమీ కాదు. గతంలో అనేక వివాదాల్లో చిక్కుకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. చంద్రబాబు హెచ్చరికలంటే ఆయనను దగ్గర నుంచి చూసిన వారికి అందరికీ తెలుసు. చంద్రబాబు నాయుడు హెచ్చరికల కంటే రాజకీయ భవిష్యత్ పైనే ఎక్కువగా హిత బోధ చేయడం అలవాటు. అందుకే కొలికపూడి పెద్దగా పట్టించుకోలేదన్న టాక్ కూడా పార్టీలో వినిపిస్తుంది. అయితే క్రమశిక్షణ కమిటీ ఈ వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చినా ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకునే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది వాస్తవం... పోలింగ్ పెరిగితే ఎవరికి లాభం? ఇంకా మూడేళ్ల సమయం... శాసనసభ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేయడం వేరు. కానీ కొలికపూడి రూటు వేరు. ఆ సంగతి పార్టీలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కొలికపూడిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే మూడేళ్ల పాటు తలనొప్పులు భరించాల్సి ఉంటుంది. అసెంబ్లీలోనూ, బయటా ఆయన వ్యవహార శైలి మారుతుంది. ఆయనను అడ్డుకునే పరిస్థితి ఎవరూ చేయరు. కొలికపూడి శ్రీనివాసరావును సామాజికవర్గంలో చూడకపోయినా, ఆయన రాజకీయాలను లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి అని తెలుసు. ఆయన టీడీపీలో ప్రతి రోజూ ఏదో థౌంజడ్ వాలాను పేలుస్తూ వెళతాడు. అసలు విషయాలు పక్కదారి పట్టి కొలికపూడి హైలెట్ అయ్యే అవకాశాలున్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని చెప్పడం వెనక కూడా ఇదే కారణం. వచ్చే ఎన్నికల వరకూ ఓపిగ్గా కొలికపూడి శ్రీనివాసరావును భరించడం తప్ప మరో మార్గం చంద్రబాబుకు లేదు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా కొలికపూడికి టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. ఆ విషయం కొలికపూడికి కూడా అర్థమయి ఉంటుంది. కానీ ఈ మూడేళ్ల పాటు ఆయనపై పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకుంటేనే ఇద్దరికీ ఉత్తమం అన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. దూకుడా అధినాయకత్వం నిర్ణయం తీసుకుంటే ఇక కొలికపూడి వేసే సర్జికల్ స్ట్రైయిక్స్ ను నిత్యం భరించాల్సి వస్తుంది. అంత సాహసం పార్టీ నాయకత్వం చేయకపోవచ్చు. కాబట్టి కొలికపూడి శ్రీనివాసరావుపై ఇప్పట్లో చర్యలు తీసుకోరన్నది వాస్తవం. అదే సమయంలో వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వరన్నది కూడా అంతే నిజం. అందుకోసమే చంద్రబాబు బహుశా చంద్రబాబు ఆ డైలాగ్ వాడి ఉంటారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వర్క్ స్టేషన్లు

**రాజమండ్రి, నవంబర్ 11, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్ల ఏర్పాటు కోసం ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఐటీ, ఐటీ ఆధారిత సంస్థల ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసుకునేందుకు వీలుగా.. ఈ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ వర్క్ స్టేషన్ల ద్వారా ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే వెసలుబాటు కలుగుతుంది. అటు వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం నుంచి సాయం, ఉపాధి లభించనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు ఏర్పాటుచేయాలని సంకల్పించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధానమైన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వరకూ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. అలాగే వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసే వారికి ఆర్థిక సాయం కూడా అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కేబినెట్ భేటీలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది.మరోవైపు రాష్ట్రంలోనియువతకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. 18 నుంచి 50 ఏళ్లలోపు ఉండి.. టెక్నాలజీపై అవగాహన, విద్యార్హత కలిగిన వారికి ఈ విధానంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కౌశలం సర్వే చేపట్టారు. ప్రస్తుతం సర్వే పూర్తవగా.. వివరాలను నమోదు చేసుకున్న వారికి తదుపరి ప్రక్రియ ప్రారంభించనున్నారు. వీరితో పాటుగా.. వివిధ కంపెనీలలో పనిచేస్తూ ఇప్పటికే వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వారికిప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసి.. బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ వర్క్ స్టేషన్‌లో కనీసం 20 నుంచి 25 మంది పని చేసుకునేలా సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తారు. మరోవైపు చెన్నై,
బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగుల్లో ఏపీకి చెందిన వారు చాలా మంది ఉంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఏపీకి చెందిన యువత ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారు.
అయితే ఇలాంటి వారు ఇంటి నుంచి పనిచేసేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే.. వారికి ఇంటి అద్దె, రవాణా, ఇతర ఖర్చులు తగ్గటంతో పాటుగా ఆయా కంపెనీలకు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వర్క్ స్టేషన్ల ఆలోచన చేశారు. ఇవి కార్యరూపం దాల్చిన తర్వాత.. ప్రభుత్వం ప్రైవేటు ఐటీ, ఇతర సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరపనుంది. ఇవి అమల్లోకి వస్తే అటు ఉద్యోగులతో పాటుగా.. ఏర్పాటు చేసే వారికి కూడా ఉపాధి, ప్రభుత్వ సాయం అందుతుంది.

# తీర ప్రాంతాల్లో భారీగా క్లస్టర్లు...



**ఒంగోలు, నవంబర్ 11, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసింది. తీరం వెంబడి పోర్టులతో పాటు పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే సేవలు అందిస్తున్న పోర్టులతో పాటు.. నిర్మాణంలో ఉన్న పోర్టుల సమీపంలో పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకి సిద్ధమవుతోంది. ఈ మేరకు పోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 1,220 కోట్లు కేయాయించాలనే ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఒక్కో పోర్టు సమీపంలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు, అనుబంధ పరిశ్రమలతో లక్షల మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం ఈ తీర ప్రాంతానికి ఉంది. అయితే చాలా ప్రభుత్వాలు తీర ప్రాంత అభివృద్ధిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లలేకపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించింది. రాష్ట్రంలోని తీర ప్రాంతంలో పోర్టులు.. వాటికి అనుసంధానంగా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించింది. తీర ప్రాంతం వెంట జిల్లాల్లో మారిటైం ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందించింది. అందుకోసం పోర్టు ప్రాక్సిమల్ ఏరియా.. అంటే పోర్టు నుంచి కనీసం రెండు మూడు కి.మీ. పరిధిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి రూ. రూ.1,220 కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.ఓడరేవు సమీపంలో జరిగే కార్యకలాపాలకు అనుగుణంగా.. ఆయా క్లస్టర్లు అభివృద్ధి చేయనున్నారు. దాని కోసం పోర్టుకు సమీపంలో ఉన్న ఉప్పు భూములను వినియోగించుకోవాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఆ భూములను రాష్ట్రానికి కేటాయించేలా కేంద్రాన్ని కోరాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధితో పాటు.. పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంలో ఉన్న గ్రామాలను కలుపుకుని నగరాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నగరాలకు కావాల్సిన మౌలికసదుపాయాల నిర్మాణానికి.. సాగరమాల 2.0 నిధులు ఉపయోగించుకునేలా ప్రణాళికలు రచిస్తోంది.ఏపీలో ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నంలో పోర్టులు ఉన్న సంగతి తెలిసిందే. వీటికి అదనంగా.. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ సెజ్‌లో కొత్త పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా నావల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్స్ కోసం రాంబిల్లిలో.. మరో పోర్టును నిర్మిస్తున్నారు. వీటికి అదనంగా నక్కపల్లి, దుగరాజపట్నంలో పోర్టులు నిర్మించాలని ప్రభుత్వం అనుకుంటోంది.

ఇలా ప్రతి 50 కిలోమీటర్లకు ఓ పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్‌లు, పోర్టు ఆధారిత పారిశ్రామిక క్లస్టర్లు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటికే ఉన్న విశాఖపట్నం పోర్టు సమీపంలో సముద్ర ఆధారిత వాణిజ్యాన్ని ప్రోత్సహించేలా క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి. మూలపేట పోర్టు సమీపంలో రసాయన పరిశ్రమలు, వాటికి అనుబంధ కార్యకలాపాలు నిర్వహించే యూనిట్ల క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాంబిల్లిలో నిర్మిస్తున్న పోర్టు సమీపంలో రక్షణరంగ పరిశ్రమల కోసం క్లస్టర్.. కాకినాడలో పెట్రోలియం ఆయిల్, లూబ్రికెంట్స్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా క్లస్టర్.. మచిలీపట్నంలో హెవీ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా రామాయపట్నం, కృష్ణపట్నం, దుగ్గరాజపట్నం వంటి పోర్టుల సమీపంలో.. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## జడేజాను రిటైన్ చేసుకోవాలి.. CSK కోసం చేసిన పోరాటం మర్చిపోకూడదు: రైనా



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నుంచి స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ట్రేడింగ్ ద్వారా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వెళు తున్నాడనే వార్తలు ప్రస్తుతం సంచలనంగా మారాయి. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 12 సీజన్ ల పాటు చెన్నై జట్టులో కొనసాగిన ఈ స్టార్ ఆల్ రౌండర్ ను చెన్నై సూపర్ కింగ్స్ వదులుకోవడానికి సిద్ధమైంది. సూపర్ కింగ్స్ తమ జట్టులోకి రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ ను ట్రేడింగ్ ద్వారా తీసుకోనుంది. శాంసన్ చెన్నై జట్టులోకి వస్తే ట్రేడింగ్ ద్వారా వారు జడేజాతో పాటు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సామ్ కరణ్ ను రాజస్థాన్ కు ఇవ్వడానికి అంగీకరించినట్టు తెలుస్తుంది.

అధికారిక ప్రకటన రాకపోయినా ఈ ట్రేడింగ్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టు గట్టిగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ లెజెండరీ ఆటగాడు సురేష్ రైనా ఆల్ రౌండర్ జడేజాపై చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. రైనా మాట్లాడుతూ ఇలా అన్నాడు. "జడేజాను చెన్నై సూపర్ కింగ్స్ ఖచ్చితంగా రిటైన్ చేసుకోవాలి. అతను %జూఖ%కు గన్ ప్లేయర్. చెన్నై జట్టు కోసం ఎన్నో సంవత్సరాలు అతను చేసిన కృషి మరువలేనిది. కాబట్టి సర్ జడేజా చెన్నై జట్టుతోనే ఉండాలి". అని రైనా చెప్పుకొచ్చాడు. పెద్ద పెద్ద స్పోర్ట్స్ నివేదికలు ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేయడంతో ఈ ట్రేడింగ్ దాదాపు సెట్ అయినట్టు సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. జడేజా ఇప్పటివరకు 254 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ మెగా టోర్నమెంట్‌లో ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, దినేష్ కార్తీక్ తర్వాత అత్యధిక మ్యాచ్ లాడిన ఐదో ప్లేయర్ గా నిలిచాడు. 143 వికెట్లతో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా జడేజాని కావడం విశేషం. 16 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను సాధించాడు. ధోనీతో పాటు అత్యధిక ప్లేయర్-ఆఫ్-ది-మ్యాచ్ అవార్డులు (16) కూడా జడేజా సొంతం. 2022లో జడేజాను చెన్నై కెప్టెన్ గా నియమించిన జట్టు ఘోరంగా ఆడడంతో మళ్ళీ ధోనీనే సారథిగా నియమించింది. 19 ఏళ్ల వయసులో జడేజా ఐపీఎల్‌లో ప్రాతినిధ్యం వహించిన తొలి జట్టు ఆర్ఆర్. 2008లో అతను టైటిల్ గెలుచుకున్న తొలి జట్టు కూడా అదే. జడేజా మొదటి రెండు సీజన్లలో ఆర్ఆర్ తరపున ఆడాడు. 2010లో ముంబై ఇండియన్స్‌తో నేరుగా ఒప్పందంపై చర్చలు జరపడానికి ప్రయత్నించినందుకు ఐపీఎల్ అతనిని సస్పెండ్ చేసింది. నిషేధం తర్వాత జడేజా 2011లో కొచ్చి టస్కర్స్ తరపున ఆడాడు. 2012లో %జూఖ% 2 మిలియన్లకు కొనుగోలు చేసింది.

## జమ్మూ కాశ్మీర్ చారిత్రాత్మక గెలుపు.. 65 సంవత్సరాల తర్వాత రంజీ ట్రోఫీలో ఢిల్లీపై విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూ కాశ్మీర్ చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. రంజీ ట్రోఫీలో ఢిల్లీని ఓడించి సంచలన విజయాన్ని నమోదు చేసింది. 65 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ ట్రోఫీలో ఢిల్లీపై జమ్మూ కాశ్మీర్ గెలవడం విశేషం. రాజధానిలో ఒక రోజు ముందు జరిగిన పేలుడు తర్వాత కట్టుదిట్టమైన భద్రత మధ్య మ్యాచ్ జరిగింది. మంగళవారం (నవంబర్ 11) అరుణ్ జైట్లీ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో ఢిల్లీపై జమ్మూ కాశ్మీర్ అలవోక విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయంతో జమ్మూ కాశ్మీర్ ఈ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదు చేసుకొని గ్రూప్ డి స్టాండింగ్స్‌లో ముంబై తర్వాత రెండో స్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి జమ్మూ అండ్ కాశ్మీర్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటింగ్ లో విఫలమైంది. జమ్మూ అండ్ కాశ్మీర్ పేసర్ ఔకిబ్ నబీ 35 పరుగులకు 5 వికెట్లు పడగొట్టడంతో ఢిల్లీ తమ తొలి ఇన్నింగ్స్‌లో 211 పరుగులకు ఆలౌటైంది. వంశజ్ శర్మ (2/57), అబిద్ ముష్తాక్ (2/30) రాణించారు. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జమ్మూ అండ్ కాశ్మీర్ 310 పరుగులు చేసింది. కెప్టెన్ పరాస్ డోగ్రా 106 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించాడు. అబ్దుల్ సమద్ 85 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడడంతో పాటు.. కన్హయ్య వాధవన్ (47) రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో వీరు ముగ్గురు అద్భుతమైన బ్యాటింగ్ కారణంగా జమ్మూ అండ్ కాశ్మీర్ కు తొలి ఇన్నింగ్స్ లో 99 పరుగుల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ లో ఢిల్లీ 277 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ ఆయుష్ బదోనీ 72, ఆయుష్ దోసేజా 62 పరుగులతో రాణించారు. ఒక దశలో 5 వికెట్ల నష్టానికి 267 పరుగులతో పటిష్టంగా కనిపించిన ఢిల్లీ చివరి ఐదు వికెట్లను 10 పరుగుల తేడాలో కోల్పోయింది. స్పిన్నర్ వంశజ్ శర్మ 68 పరుగులకు 6 వికెట్లు పడగొట్టి ఢిల్లీ వెన్నువిరిచాడు. 179 పరుగుల స్వల్ప టార్గెట్ ను జమ్మూ అండ్ కాశ్మీర్ మూడు వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసి గెలిచింది.

## తొలి టెస్టుకు ర్యాంక్ టర్నర్ లేదు.. ఈడెన్ గార్డెన్ పిచ్‌పై క్లారిటీ ఇచ్చిన గంగూలీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న తొలి టెస్టుపై ఆసక్తి నెలకొంది. నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ తొలి టెస్టుకు ఆతిథ్యమిస్తుంది. ఓ వైపు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న సౌతాఫ్రికా.. మరోవైపు స్వదేశంలో తిరుగులేని టీమిండియా. దీంతో ఈ టెస్ట్ మ్యాచ్ పై భారీ హైప్ నెలకొంది. ఈ మ్యాచ్ కు టికెట్స్ కూడా ఇప్పటికే సోల్డ్ ఔట్ అయిపోవడం విశేషం. సొంతగడ్డ కావడంతో టీమిండియా ఈ మ్యాచ్ లో ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ఆరేళ్ల తర్వాత ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్ లో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు పిచ్ ఎలా ఉండబోతుందో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (%జూాదీ%) అధ్యక్షుడు గంగూలీ ఒక క్లారిటీ ఇచ్చారు. ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగబోయే తొలి టెస్టుకు భారత క్రికెట్ జట్టు స్పిన్-ఫ్రెండ్లీ పిచ్ కోసం రిక్వెస్ట్ చేయలేదని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (%జూాదీ%) అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ధృవీకరించారు. ఈడెన్ గార్డెన్స్‌లో భారత జట్టు యాజమాన్యం ర్యాంక్-టర్నర్ పిచ్ కావాలని అడగకపోవడంతో ఈ మ్యాచ్ లో బ్యాటర్లు పరుగుల వరద పారించడం ఖాయంగా కనిపిస్తుంది. గత ఏడాది న్యూజిలాండ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో 0-3 తేడాతో ఓడిపోవడంతో ప్రత్యేక స్పిన్ ట్రాక్స్ తయారు చేయడంలో కాస్త వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది. పిచ్ గురించి క్యూరేటర్ మాట్లాడుతూ ఇలా అన్నాడు. " పిచ్ పై చాలా త్వరగా పగుళ్లు కనిపించే అవకాశం ఉంది. ఆట ముందుకు సాగుతున్న కొద్దీ బంతి గరుకుగా మారుతుంది. ఇలా జరగడం వలన రివర్స్ స్వింగ్‌కు హెల్ప్ అవుతుంది. బుమ్రాలాంటి ఫాస్ట్ బౌలర్లకు ఇది కలిసొచ్చే విషయం. వికెట్ స్థిరంగా బౌన్స్ అవడంతో పాటు బ్యాటర్లకు సహకరిస్తుంది. నిజానికి ఇది చాలా మంచి బ్యాటింగ్ వికెట్. అని పిచ్ క్యూరేటర్ తెలిపారు. 2019లో ఇండియా- బంగ్లాదేశ్ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ తర్వాత ఈడెన్‌లో జరగబోయే తొలి టెస్ట్ ఇదే కావడం గమనార్హం.

## సంతాన ప్రాప్తిరస్తు.. చాందిని మెరుపులే మెరుపులు







ఒక తెలుగమ్మాయికి అవకాశం రావడమే గొప్ప అనుకుంటే, ఇప్పుడు చాలా మంది తెలుగమ్మాయిలదే గ్లామర్ ఇండస్ట్రీలో హవా. కేవలం తెలుగు చిత్రాల్లోనే కాదు, ఇరుగు పొరుగు భాషల్లోను రాణిస్తున్న తెలుగమ్మాయిలు ఉన్నారు. ఇక సోషల్ మీడియాలు, ఇతర డిజిటల్ మాధ్యమాల ద్వారా తమను తాము పరిచయం చేసుకుని నటీనటులుగా ఎదుగుతున్న వారు ఉన్నారు. ఆరంభం లఘు చిత్రాలతో పాపులరైన చాందిని చౌదరి తెలుగు చిత్రసీమలో కథానాయికగా అవకాశాలు అందుకుని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కెరీర్ బండిని నడిపిస్తున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్లుగా చాందిని చౌదరి నటనా రంగంలో కెరీర్ ని విజయవంతంగా కొనసాగిస్తోంది. కేటుగాడు సినిమాతో తెలుగు సినిమారంగంలోకి ప్రవేశించిన చాందిని విశాఖ అమ్మాయి. బెంగళూరులో చదువుతున్న సమయంలోనే లఘుచిత్రాలలో నటించింది. ఆరంభం యమ్.ఆర్ ప్రొడక్షన్స్ వారి %-%ది వీక్%-% అనే లఘు చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ప్రేమ ప్రేమ, లవ్ ఎట్ ఫస్ట్ సైట్, ట్రూ లవ్, అప్రోచ్, ప్రపోజల్, మధురం, సాంబార్ ఇడ్లీ, లక్కీ, టూ సైడ్ లవ్, ఫాల్ ఇన్ లవ్, రోమియో జూలియట్ ఇలా వరుసగా లఘు చిత్రాలలో నటించగా చాందినికి గుర్తింపునిచ్చాయి. మొదట్లో యువ కథానాయకుడు రాజ్ తరుణ్ తో కలిసి చాలా లఘు చిత్రాలలో నటించి విజయవంతమైన జంటగా పేరు తెచ్చుకున్నారు. అందులో ఒకటి %-%ది బ్లైండ్ డేట్%-%. అయితే ఈ జంట పెద్ద తెరపై మాత్రం కలిసి నటించలేదు.

2013లో వచ్చిన మధురం లఘుచిత్రంలో చాందిని నటనను చూసిన ముళ్ళపూడి వరా, కె.రాఘవేంద్రరావులు %-%కుందనపు బొమ్మ%-% అనే చిత్రంలో అవకాశం ఇచ్చారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా 2015 జనవరిలో ప్రారంభమైంది. 2015లో కేటుగాడు చిత్రంతో తెలుగు చలన చిత్ర తెరకు పరిచయం అయ్యింది. అంతకుముందు తను లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాలలో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత కేటుగాడు సినిమాలో కథానాయికగా నటించిన చాందిని బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాలలో కూడా నటించింది. 2018లో వచ్చిన మను సినిమాలో తన పాత్రకు ప్రశంసలు అందుకుంది. 2020లో సుహాస్ సరసన కలర్ ఫోటో సినిమాలో నటించింది. ఆ తర్వాత కెరీర్ పరంగా వెనుదిరగలేదు. ఇప్పుడు చాందిని చౌదరి కథానాయికగా, విక్రాంత్ కథానాయకుడిగా నటించిన %-%సంతాన ప్రాప్తిరస్తు%-% విడుదలకు సిద్ధమవుతోంది. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్‌లపై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. ఈ సినిమా టీజర్ , ట్రైలర్‌కు ఇప్పటికే అద్భుత స్పందన వచ్చింది. నవంబర్ 14న సినిమా థియేటర్లలో విడుదల కానుంది. సోమవారం సాయంత్రం ప్రీరిలీజ్ వేడుకలో చిత్రబృందం సందడి చేసింది. ఈ వేడుక ఆద్యంతం చాందిని చౌదరి మిరుమిట్లు ప్రత్యేక ఆకర్షణగా మారాయి. అచ్చ తెలుగు అమ్మాయి ట్రెడిషనల్ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపించింది. ఈ సినిమా ట్రైలర్ కు పాజిటివ్ బజ్ రావడంతో చిత్రబృందం రెట్టించిన ఆనందంతో ప్రచారంలో వేగం పెంచింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com